


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 177 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ శనివారం 8 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


## కాంగ్రెస్ ని దెబ్బ కొట్టే
# స్కెచ్‌తో కేసీఆర్ ?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

ఒకేసారి ఏపీ తెలంగాణాలలో చెరి అయిదు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో చూస్తే టీడీపీ కూటమికి అసెంబ్లీలో 164 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. దాంతో సులువుగా అయిదు ఎమ్మెల్సీ సీట్లూ

మిగతా 2

# కాంగ్రెస్‌కు కత్తిమీద సామే?



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు ఏడాదిన్నర కావొస్తోంది. అయినా ఇప్పటికీ పదవుల భర్తీ పూర్తి కాలేదు. 6 మంత్రి పదవులు, పార్టీ పదవులు, కార్పొరేషన్, అధికార పదవులు ఖాళీగానే ఉన్నాయి. ఇక వాటి భర్తీకి ఇప్పుడు సమయం అసన్నమైనట్టుగా కనిపిస్తోంది. ఇప్పటికే కీలక హెూం మంత్రి, ఎడ్యుకేషన్ వంటి కీలక శాఖలు సీఎం రేవంత్ రెడ్డి చేతిలోనే ఉండడంతో ఇంటా బయట విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం పదవుల భర్తీకి కసరత్తు చేస్తోంది. పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉండడంతో సీనియర్ నేతలంతా తమకు పదవులు కావాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ

మిగతా 2

# మహిళలకు చంద్రబాబు కానుకలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ సీఎం చంద్రబాబు మహిళలకు వరాలు ప్రకటించను న్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కానుకలను ప్రకటించనున్నట్టు ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి. ప్రధానంగా మహిళలకు 250 కోట్ల రూపాయలతో చేపట్టిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమానికి శనివారం సీఎం శ్రీకారం చుట్టనున్నారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా మహిళలకు ఉపాధి లభించనుంది. దీనిని కరువు పీడిత కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ శిక్షణ పొందిన వారికి తొలి ఆరు మాసాలు ప్రభుత్వమే పని కల్పించనుంది. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న

మిగతా 2

## ఏపీలో ఐబీ, సీబీఎస్ఈపై
# లోకేష్ ఫుల్ క్లారిటీ!



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తమ ప్రభుత్వ హయాంలో ఏపీలో గవర్నమెంట్ స్కూల్స్ లో ఇంగ్లిష్ మీడియంతో పాటు సీబీఎస్ఈ, ఐబీ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టడంపై వైసీపీ నేతలు కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా... 2024 ఫిబ్రవరిలో ఇంటర్నేషనల్

మిగతా 2

## నీరుకారుతున్న ఉచిత బస్సు
# ఉత్సాహం ?

### ఎప్పటకప్పుడు వాయిదాలు
### మహిళల్లో పెరుగుతున్న అసహనం
### కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తోందా ?




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఉచిత బస్సు తిరుగుతుందని తాము కోరుకున్న చోటికి వెళ్లవచ్చు అని మహిళలు అయితే తెగ ఆనందపడ్డారు. ఈ రోజులలో ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్ళాలన్నా బస్సు చార్జీలు తడిసి మోపెడు అవుతున్నాయి. అందుకే ఉచిత బస్సు హామీ అంటే ఓట్ల వర్షం కురుస్తోంది. అది కర్ణాటక అయినా తెలంగాణా అయినా ఏపీ అయినా ఉచిత బస్సు పథకానికి మహిళాలోకం నీరాజనాలు పట్టింది. అయితే తెలంగాణాలో కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలోకి రావడమేంటి ఉచిత బస్సు పథకాన్ని విజయవంతంగా అమలు చేశాయి. రాష్ట్రమంతటా ఏ మూల నుంచి ఏ మూలకైనా ఉచిత బస్సులో ప్రయాణించేందుకు వీలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. దీని వల్ల ఆర్టీసీకి నష్టం వచ్చినా ప్రభుత్వ ఆదాయానికి ఇబ్బంది వచ్చినా కూడా ధైర్యంగానే కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణా

మిగతా 2

# కొడాలి కోసం వేట

### రంగంలోకి దిగిన గుడివాడ పోలీసులు



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వానికి టార్గెట్ గా మారిన మాజీ మంత్రి కొడాలి నానికి ఉచ్చు బిగిస్తున్నారా? అనే అనుమానాలు మొదలయ్యాయి. గతంలో కొడాలితో పాటు ఆయన అనుచరులపై నమోదైన కేసుల్లో విచారణకు హాజరుకావాలంటూ గుడివాడ పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేయడం సంచలనం రేపుతోంది. ఈ ఊహించని పరిణామంతో కొడాలితోపాటు ఆయన అనుచరులు షాక్ తిన్నారని అంటున్నారు. ఉమ్మడి క్రిష్ణా జిల్లాలో కూటమి ప్రభుత్వానికి టార్గెట్ గా మారిన ముగ్గురు

మిగతా 2

# ప్రజారోగ్య భద్రతకు కేంద్రం అత్యధిక ప్రాధాన్యత

### వచ్చే రెండేళ్లలో దేశంలో మరో 25వేల జనఔషధి కేంద్రాలు.. హుకుంపేటలో జన ఔషధి దివస్‌లో ఎం.పీ పురందేశ్వరి



**రాజమహేంద్రవరం రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజారోగ్య భద్రతకు కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు,ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.అందులో భాగంగానే తక్కువ ధరకే నాణ్యమైన మందులు అందించే జన ఔషధి కేంద్రాలను తెరిచిందని తెలిపారు. ప్రస్తుతం 15వేల జన ఔషధి కేంద్రాలు దేశవ్యాప్తంగా ఉండగా, రానున్న రెండేళ్లలో మరో పాతిక వేల కేంద్రాలు ప్రారంభిచాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. అతి తక్కువ ధరకు మందులు అందించే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోది అధికారం చేపట్టిన తర్వాత ఈ పథకం ప్రారంభించారని, ప్రతియేటా మార్చి 7న జన ఔషధి దినోత్సవం నిర్వహించుకుంటు న్నామని ఎంపీ పురందేశ్వరి వివరించారు.బిజెపి జాతీయ అధ్యక్షులు,కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా నిర్దేశాను సారం రాజమండ్రి రూరల్

మిగతా 2

## నాగబాబు
# ఎమ్మెల్సీ లాంచనం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

మెగా బ్రదర్ ఎమ్మెల్సీ అయినట్లే. ఆయన నామినేషన్ దాఖలు చేయడంతోనే ఆ విషయం స్పష్టం అయింది. జనసేన టీడీపీ బీజేపీల కలయికతో ఆయన ఖాళీ అయిన అయిదు ఎమ్మెల్సీ సీట్లను గెలుచుకుంటారు. ఇది రాజకీయ గణితం చెబుతున్న మాట. ఇక మంచి రోజు చూసుకుని నాగబాబు తన నామినేషన్ పత్రాలను శుక్రవారం దాఖలు చేశారు. ఆయన వెంట కూటమి పెద్దలు అంతా

మిగతా 2

# క్షత్రియుల్లో పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా



3

## మహిళల్లో అంతర్జాతీయ ఐక్యతను
# పెంపొందించడానికి కృషి చెయ్యాలి

### అంబరానంటిన నారీ ఫెస్ట్ సంబరాలు.. హాజరైన వీసీ ప్రసన్న శ్రీ, కలెక్టర్ ప్రశాంతి ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు





**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ లో మూడు రోజుల పాటు నిర్వహించిన నారీ ఫెస్ట్ సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారం నారీ ఫెస్ట్ ముగింపు సమావేశాన్ని యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాగణంతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు, స్థానిక మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, కలెక్టర్ పి.ప్రశాంతి

మిగతా 2

## రాజీనామాలు చేసినా అతీ గతీ లేని
# వైసీపీ ఎమ్మెల్సీలు !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో వింత విచిత్రమైన రాజకీయం సాగుతోంది. నిజానికి ఈ రాజకీయాల వెనక తగిన వ్యూహాలు కూడా ఉన్నాయి అని చెప్పాలి. దాంతో మాకొద్దీ పదవి అని కొందరు ఎమ్మెల్సీలు వైసీపీ నుంచి వేరుపడి రాజీనామాలు ఇచ్చినా వాటికి ఈ రోజుకీ అతీ గతీ లేదని అంటున్నారు. వైసీపీ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలు కాగానే వరసగా కొందరు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేశారు. ఈ ప్రక్రియ ఆగస్టు నెల నుంచి మొదలైంది. ప్రకాశం జిల్లాకు చెందిన పోతుల సునీత, తిరుపతి జిల్లకు చెందిన బల్లి కళ్యాణ చక్రవర్తి. గోదావరి జిల్లాకు చెందిన కర్రి పద్మశ్రీ వంటి వారు రాజీనామా చేశారు. ఈ రాజీనాలు అన్నీ జరిగి ఆరు నెలలు అయింది అని అంటున్నారు. వీరంతా శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజుని స్వయంగా కలసి రాజీనామా పత్రాలను ఇచ్చారు. తాము

మిగతా 2

# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ



3

# ఎడిటర్ వాయిస్

## ఇప్పటికైనా స్పందించాలి

పీకల్లోతు అవినీతి ఆరోపణల్లో చిక్కుకున్న సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) మాజీ చైర్ పర్సన్ మాదబీ పూరి బుచ్ విషయంలో కేంద్రంలోని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం మానివేయాలి. అవినీతి నిరోధక శాఖ కేసులను విచారించే ముంబయిలోని ప్రత్యేక కోర్టు ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించిన తరువాత కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోకపోవడం క్షంతవ్యం కాదు. పూరి బుచ్‌తో పాటు, బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ చైర్మన్ ప్రమోద్ అగర్వాల్, సెబీ సుందరరామన్ రామమూర్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎసిబిని ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ప్రత్యేక న్యాయస్థానం ఈ ఆదేశాలు జారీ చేస్తే, హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునేంతవరకు కేంద్ర ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేకపోవడం గమనార్హం. ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలన్న ప్రత్యేక కోర్టు ఆదేశాలను పూర్తిగా కొట్టివేయాలని హైకోర్టును పూరి బుచ్ అభ్యర్థించగా అందుకు నిరాకరించిన న్యాయస్థానం తొలుత ఒక రోజుకు, ఆ తరువాత నాలుగు వారాలకు స్టే ఇచ్చింది. 1994లో జరిగిన ఒక లావాదేవీలో సెబీ నిర్లక్ష్యం కారణంగా తన కుటుంబం భారీ ఆర్థిక నష్టానికి గురైందని, దానికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నది ఈ కేసులో ఫిర్యాదుదారుని వాదన. అప్పట్లో తాను సెబిలోనే లేనని వాదించి పూరి బుచ్ హైకోర్టులో స్టే పొందారు. అయితే, సెబి నిర్లక్ష్యం ఉందా లేదా అన్నదే అసలు ప్రశ్న! ఆ నిర్లక్ష్యం మోసపూరిత కంపెనీకి ప్రజలను నష్టపరిచే అవకాశం ఇచ్చిందా లేదా అన్నది మరో ప్రశ్న! తప్పు ఎప్పుడు జరిగిందన్నది కాదు, తప్పు జరిగిందని తెల్సిన తరువాత బాధ్యత కలిగిన పదవిలో ఉండి ఏం చేశారన్నది ఇంకో ప్రశ్న! ఈ ప్రశ్నలకు హైకోర్టు విచారణలో సమాధానాలు వస్తాయో లేదో చూడాల్సి వుంది. సెబి అధ్యక్షురాలిగా ఉన్నన్ని రోజులు మాదబీ పూరి బుచ్‌పై ఈగ కూడా వాలని పరిస్థితి ఉందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దీంతో బాధ్యతలు విరమించిన మరుసటి రోజే ప్రత్యేక న్యాయస్థానం ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించడం చర్చనీయాంశంగా మారింది. సాంకేతిక కారణాలతో ఈ కేసులో స్టే పొందినప్పటికీ, ఆమెపై వెల్లువెత్తిన ఆరోపణల నుండి తప్పించుకోవడం అంత సులభం కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. పదవిలో ఉన్నన్ని రోజులు ఆమెకు మోడీ ప్రభుత్వ అండ పుష్కలంగా లభించింది. దీంతో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తినా, కొన్నింటికి ప్రాథమిక సాక్ష్యాధారాలు వెలుగులోకి వచ్చినా ఆమెపై నామమాత్రపు చర్యలు కూడా తీసుకోలేదు. దీంతో సెబి ప్రతిష్ట కూడా మసకబారింది. నిజానికి, 1992లో వెలుగులోకి వచ్చిన హర్షద్ మెహతా కుంభకోణం తరువాత స్టాక్ లావాదేవీలపై మాదబీ పూరి బుచ్ సెబీ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలోనే భారీ స్థాయిలో చర్చ జరిగింది. న్యూయార్క్‌కు చెందిన షార్ట్‌సెల్లర్ హిండెన్ బర్గ్ పరిశోధనలో వెలుగులోకి వచ్చిన అంశాలే దీనికి కారణం. భారత ప్రభుత్వ తీర్మానం ద్వారా 1988లో ఏర్పాటైన సెబి అచిర కాలంలోనే ప్రతిష్టాత్మక సంస్థగా రూపుదిద్దుకుంది. 5.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తికి భారత స్టాక్ మార్కెట్‌ను చేర్చడంలో సెబీది కీలక పాత్ర. దీనికోసం ఆ సంస్థ ఎన్నో కఠిన నియమాలు రూపొందించి అమలు చేస్తోంది. హర్షద్ మెహతా కుంభకోణం తరువాత మరోసారి అటువంటి అవకతవకలు జరగకుండా రూపొందించిన నియమ నిబంధనలను ప్రధానమంత్రి మోడీకి అత్యంత సన్నిహితుడైన అదానికి లబ్ధి చేయడం కోసం తుంగలో తొక్కారన్నది పూరి బుచ్‌పై ఉన్న ప్రధాన ఆరోపణ. స్టాక్ మార్కెట్ అవకతవకలకు సంబంధించి అదానిపై నమోదైన 24 అభియోగాలను సెబీ అధ్యక్షురాలి హెూదాలో విచారించి ఆమె క్లీన్ చిట్ ఇచ్చారు. స్టాక్ ధరల తారుమారు, కార్పొరేట్ దుష్ప్రవర్తన, అదాని



పెట్టుబడులు ఉన్న ఆఫ్‌షోర్ సంస్థల్లో తన భర్తతో కలిసి వాటాలు తీసుకోవడం తదితర అంశాలను కూడా హిండెన్‌బర్గ్ వెలుగులోకి తెచ్చింది. నిజానికీ, ఈ ఆరోపణలు వచ్చిన వెంటనే తనంతట తానుగా ఆమె పదవి నుండి తప్పుకొని ఉండాల్సింది. లేదా, కేంద్ర ప్రభుత్వమైనా తప్పించి, అనంతర చర్యలు తీసుకోవాల్సి ఉండింది.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## కాంగ్రెస్‌కు కత్తిమీద సామే?

కష్టాల్లో ఉన్నప్పుడు తాము చేసిన సేవలు గుర్తించాలని, పార్టీ కోసం ఆర్థికంగా ఎంతో నష్టపోయామని..ఇలా ఎవరికి వారు తమ లాబీయింగ్ లు మొదలుపెట్టారు. ఈ తరుణంలో కాంగ్రెస్ పదవుల భర్తీకి రంగం సిద్ధం చేసింది. పదవుల భర్తీకి ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ కులాల కోణంలోనే కసరత్తు చేస్తోంది. ముందుగా కేబినెట్ బెర్తుల్లో రెడ్లు, బీసీలకు రెండేసి పదవులు ఇవ్వాలనే విషయంలో తీవ్ర పోటీ ఎదురవుతోంది. బీసీలకు రెండు పదవులు ఇవ్వాల్సిందే అంటూ ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ఇక ఎస్సీల్లో మాల, మాదిగలు, బీసీల్లో ఐదు ప్రధాన కులాలు, ఎస్టీల్లో లంబాడా సామాజికవర్గాలను నొప్పించకుండా పదవుల భర్తీ చేయాలని అధిష్ఠానం భావిస్తోంది. అలాగే మిగతా పదవులకు పార్టీ కోసం త్యాగం చేసిన వారికి, సీనియర్లకు చాన్స్ ఇవ్వనున్నారు. ఈనెల 10 కల్లా ఈ కసరత్తు పూర్తవుతుందని అంటున్నారు. ఆరు క్యాబినెట్ పదవులు, ఒక డిప్యూటీ స్పీకర్, ఒక చీఫ్ విప్, ఢిల్లీలో ప్రత్యేక ప్రతినిధి, రెండు లేదా మూడు ప్రభుత్వ సలహాదారులు, నాలుగు ఎమ్మెల్సీలు, నలుగురు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు, నాలుగు ఎమ్మెల్సీలు, ఇద్దరు ఏఐసీసీ కార్యదర్శులు, ఇలా కీలక పదవులతో పాటు అనేక ఇతర కార్పొరేషన్ పదవులను కులాల సమీకరణంలో భర్తీ చేయాలని చూస్తున్నారు.

## మహిళలకు చంద్రబాబు కానుకలు

యూనిఫాం కుట్టడంతోపాటు.. ప్రభుత్వ కార్యక్రమాలకు అవసరమైన పనులను కూడా వారికే అప్పగించేలా.. ప్రణాళిక సిద్ధం చేసినట్టు సీఎంవో తెలిపింది. అదేవిధంగా చిన్న సూక్ష్మ మధ్యతరగతి పరిశ్రమల్లో మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమానికి కూడా సీఎం చంద్రబాబు రిబ్బన్ కటింగ్ చేయనున్నారు. తద్వారా.. మహిళలను పారిశ్రామికంగా ప్రోత్సహించనున్నారు.

## స్కెచ్‌తో కేసీఆర్ ?

ఆ పార్టీ ఖాతాలో పడనున్నాయి. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్న వైసీపీ కనీసం పోటీ ఆలోచనకు కూడా సాహసించలేని పరిస్థితి ఉంది. దాంతో ఏపీలో ఈ నెల 10న నామినేషన్ల దాఖలుకు చివరి రోజున కూటమి నుంచే అభ్యర్థులు ఉంటారు. నామినేషన్ల పరిశీలన అనంతరం ఏకగ్రీవంగా ప్రకటిస్తారు. దాంతో ఏపీ రాజకీయంలో మజా ఏమీ ఉండదు. కానీ తెలంగాణాలో సీన్ అలా కాదు, అక్కడ బీఆర్ఎస్ బలంగా ఉంది. ఆ పార్టీకి కనీసంగా ఒక్క సీటు అయినా దక్కుతుంది. అయితే నిజానికి 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ కి 39 మంది ఎమ్మెల్యేలు గెలిచి వచ్చారు. కానీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే మరణించడంతో ఉప ఎన్నిక వచ్చి అక్కడ సీటు పోయింది. మిగిలిన 38 మందిలో పది మంది కాంగ్రెస్ వైపుగా వెళ్ళారు. దాంతో 28 మంది మాత్రమే బీఆర్ఎస్ కి మిగిలారు. ఇక మొత్తం 119 మంది ఎమ్మెల్యేల కోటా నుంచి 5గురు ఎమ్మెల్సీలు తీసుకుంటే కచ్చితంగా ఒక్కో ఎమ్మెల్సీ గెలవడానికి 24 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. అంటే బీఆర్ స్ కి 28 మంది ఉంటే ఒక్కరే తప్ప ఇద్దరు అన్నది సాధ్యపడదు. కానీ కేసీఆర్ ఈ విషయంలో మాస్టర్ స్కెచ్ ని గీస్తున్నారు అని అంటున్నారు. ఆయన తాజాగా తన ఫాం హౌస్ లో పార్టీ సీనియర్లతో ఇదే విషయం మీద సీరియస్ గా మీటింగ్ పెట్టారని అని అంటున్నారు. ఈ మీటింగ్ కి కేటీఆర్ హరీష్ రావు, కవిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, పువ్వాడ అజయ్ సహా కీలక నేతలు అంతా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నుంచి రెండో అభ్యర్ధిని పోటీకి పెట్టాలన్న తన ఆలోచనను కేసీఆర్ పార్టీ సీనియర్లతో పంచుకున్నారని అంటున్నారు. ఈ విధంగా చేయడానికి చాలా లెక్కలు ఉన్నాయని అంటున్నారు. బీఆర్ఎస్ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వెళ్ళినా వారు టెక్నికల్ గా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే. అందువల్ల బీఆర్ ఎస్ తన ఇద్దరు అభ్యర్థులను పోటీకి పెట్టి విప్ జారీ చేస్తుందని అంటున్నారు. విప్ జారీతో ఆ పది మంది ఎమ్మెల్యేలు కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు చేయాల్సి ఉంటుంది. లేకపోతే దాన్ని సాకుగా చూపించి వారి సభ్యత్వం మీద అనర్హత వేటు వేయించేందుకు బీఆర్ఎస్ కి ఎంతో అవకాశం ఉంటుంది అని అంటున్నారు.

## లోకేష్ ఫుల్ క్లారిటీ!

బాకలారియెట్ (ఐబీ) సిలబస్ అమలు చేసేందుకు విద్యాశాఖతో ఐబీ అధికారులు ఒప్పందం చేసుకున్నారంటూ కథనాలొచ్చాయి. నాడు ఈ విషయాలపై స్పందించిన జగన్... ప్రతీ ఏటా ఒక్కో తరగతిలో ఐబీ బోధన మొదలై 2035 నాటికి పదో తరగతి, 2037 నాటికి పన్నెండో తరగతుల్లో ఐబీ బోధన ప్రారంభమవుతుందని తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఏపీలో ఐబీ, సీబీఎస్ఈ విద్యావిధానంపై ఏపీ అసెంబ్లీలో లోకేష్ క్లారిటీ ఇచ్చారు. నాడు జరిగింది అగ్రిమెంట్ మాత్రమే అని వెల్లడించారు! గత ప్రభుత్వ హయాంలో వినిపించిన ఐబీ, సీబీఎస్ఈ విద్యావిధానంపై నేడు లోకేష్ క్లారిటీ ఇచ్చారు. ఇందులో భాగంగా... ఏపీలో ఐబీ స్కూల్స్ పెట్టలేదని.. కానీ, ఐబీ నుంచి ఓ రిపోర్ట్ తెప్పించేందుకు రూ.5కోట్లు ఖర్చు చేశారని అన్నారు. ఇక సీబీఎస్ఈ విషయానికొస్తే... తాను కూడా సీబీఎస్ఈ విద్యార్థినే అని లోకేష్ గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా టెన్త్ క్లాస్ పరీక్షలంటే.. యూనిట్ టెస్టుల నుంచి, సెమీ ఫైనల్స్, ప్రీ ఫైనల్స్, మాక్ ఫైనల్స్ తర్వాత ఫైనల్స్ కు వెళ్తామని తెలిపారు. ఇదేమీ జరగకుండా, ఉపాధ్యాయులను ప్రిపేర్ చేయకుండానే సీబీఎస్ఈ మోడల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అన్నారని.. నైన్త్ క్లాసులోనూ ఆ మోడల్ తీసుకురాలేదని అన్నారు. తాను భయపడి మాక్ ఎగ్జామ్ పెట్టమని అడిగానని.. ఆ మాక్ ఎగ్జామ్ లో 90శతం మంది పిల్లలు ఏదొక ఎగ్జామ్ లో ఫెయిల్ అయ్యారని వెల్లడించారు.

## కొడాలి కోసం వేట

నేతల్లో మాజీ మంత్రి కొడాలి నాని ఒకరని చెబుతుంటారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతోపాటు కొడాలి, మరో మాజీ మంత్రి పేర్ని నానిలను అరెస్టు చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో ప్రయత్నిస్తోందని ప్రచారం జరుగుతోంది. వల్లభనేని వంశీని గత నెలలో అరెస్టు చేయగా, బందరు బియ్యం అక్రమ తరలింపు కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న పేర్ని నానికి ఈ రోజే ముందస్తు బెయిల్ మంజూరైంది. ఈ నేపథ్యంలో కొడాలిపై పోలీసులు ఫోకస్ చేశారు. తన తల్లి మరణానికి కారణమయ్యారంటూ మాజీ మంత్రి కొడాలి, ఏపీ బెవరేజస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి, అప్పటి జేసీ మాధవీలతా రెడ్డిపై గుడివాడకు చెందిన దుగ్గిరాల ప్రభాకర్ అనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కొడాలి నానితో సహా నిందితులపై పోలీసులు 448, 427, 506 ఆర్ అండ్ డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి కొడాలి సన్నిహితులు హైకోర్టును ఆశ్రయించడంతో 41ఏ నోటీసులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. గుడివాడలో కొడాలికి షాడో నేతలుగా చలమాణి అయిన దుక్కిపాటి శశిభూషణ్, పాలడుగు రాంప్రసాద్, గుడివాడ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీనులకు పోలీసులు 41ఏ నోటీసులు ఇచ్చారు. వలంటీర్లను రాజీనామా చేయించడం, లిక్కర్ గోడౌన్ వ్యవహారంలో వీరు అభియోగాలు ఎదుర్కొంటున్నారు.

## నీరుకారుతున్న ఉచిత బస్సు

సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరూ సై అంటూ ఉచిత బస్సుని అలా నడుపుతున్నారు. %బూశ్రీంశీ =ఝుఽ – ఽ–1దీ% వీసా రిజిస్ట్రేషన్లు ప్రారంభం.. ముఖ్యమైన వివరాలు కానీ ఏపీలో మాత్రం హామీ అలాగే ఉండిపోయింది. తాజాగా భారీ బడ్జెట్ ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టినా అందులో ఉచిత బస్సు ప్రస్తావన అన్నది అసలు లేదు. కేటాయింపులు అంతకంటే లేవు. దాంతో ఉచిత బస్సు పథకం అటకెక్కిందని విపక్షాలు గట్టిగానే విమర్శించాయి. ఈ నేపథ్యంలో ఈ అనుమానాన్ని ఏకంగా సభలోనే తేల్చుకోవాలని వైసీపీ చూసింది. ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ శాసనమండలిలో మాట్లాడుతూ ఉచిత బస్సు పథకం అమలు ఎపుడు అని ప్రశ్నించడమే కాకుండా అన్నవరం టూ తిరుపతికి మహిళా ప్రయాణీకులు వెళ్ళేందుకు ఆసక్తిగా చూస్తున్నారు అని అన్నారు. దానికి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి జవాబు ఇస్తూ ఉచిత బస్సు రాష్ట్రమంతా తిరగదని చల్లగా కబురు చెప్పారు. %బూశ్రీంశీ =ఝుఽ% – భవనంపై నుంచి దూకి విదేశాంగ శాఖ అధికారి ఆత్మహత్య కేవలం జిల్లాలో మాత్రమే నడుపుతామని చెప్పి తుస్సుమనిపించారు. దీంతోనే ఇపుడు ఉచిత బస్సు ఉత్సాహం నీరు కారిందని అంటున్నారు. ఉచిత బస్సు జిల్లా దాటకపోతే ఉపయోగం ఏమిటని అంటున్నారు. దూర ప్రయాణాలకు పనికివస్తుందని కదా ఈ పథకానికి జనాలు ఆకర్షితులై ఓట్లేసింది అని అంటున్నారు. కేవలం జిల్లాలో మాత్రమే నడుపుతామని చెప్పి తుస్సుమనిపించారు. దీంతోనే ఇపుడు ఉచిత బస్సు ఉత్సాహం నీరు కారిందని అంటున్నారు. ఉచిత బస్సు జిల్లా దాటకపోతే ఉపయోగం ఏమిటని అంటున్నారు. దూర ప్రయాణాలకు పనికివస్తుందని కదా ఈ పథకానికి జనాలు ఆకర్షితులై ఓట్లేసింది అని అంటున్నారు. %బూశ్రీంశీ =ఝుఽ% – ఎన్ఆర్ఐల కొత్త భయం: ప్రమాదంలో గ్లోబల్ ఆదాయం ఇక జిల్లాలో కూడా కొన్ని నిర్దేశిత ప్రాంతాలలో ఈ ఉచిత బస్సులను తిప్పుతామని మరిన్ని సవాలక్ష కండిషన్లు పెడితే ఈ బస్సు పథకం ఎందుకు అన్న చర్చ కూడా వస్తోంది. ఇక ఉచిత బస్సుని రాష్ట్రమంతటా అమలు చేస్తే ప్రభుత్వానికి భారీగా ఆదాయం ఖర్చు అవుతుందని ఆర్టీసీకి నష్టం వస్తుందని కర్ణాటక తెలంగాణా అనుభవాలతో ఏపీ సర్కార్ ఆలోచిస్తోంది అని అంటున్నారు. అంతే కాదు అదనంగా బస్సులు కొనాలి, అలాగే సిబ్బందిని అదనంగా తీసుకోవాలి. దానికి తడిసి మోపెడు అవుతుందని లెక్క కడుతున్నారు. అదే జిల్లాలో మాత్రమే ఉచిత బస్సు అంటే కనుక కచ్చితంగా చాలా ఎక్కువగానే ఖర్చు మిగులుతుంది అని అంటున్నారు. అంతే కాదు ప్రత్యేకంగా సిబ్బందిని తీసుకోవాల్సిన అవసరం లేదు. పైగా ఈ పథకం ఇచ్చినట్లుగా అమలు చేసినట్లుగా ఉంటుంది అని ఆలోచిస్తున్నారు. ఇదీ విషయం. మరి అశ్వద్ధామ హతహా అని గట్టిగా అరచి కుంజరహా అని మెల్లగా మాట్లాడినట్లుగానే ఉంది ఈ ఉచిత బస్సు పథకం అని జనాలు అంటున్నారు.

## ప్రజారోగ్య భద్రతకు కేంద్రం అత్యధిక

మండలం హుకుంపేట ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రం ఆధ్వర్యాన నిర్వహిస్తున్న జనఔషధి కేంద్రం దగ్గర శుక్రవారం ఉదయం జన ఔషధి దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా సభలో ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ వ్యవసాయానికి అయ్యే అధిక వ్యయంతో రైతులు అలాగే వైద్యానికి అయ్యే ఖర్చులు భరించలేక ప్రజలు అప్పులపాలై పేదరికంలో కూరుకుపోయారని ఒక అంతర్జాతీయ సంస్థ నిర్ధారించిందని అన్నారు. దీన్ని గమనించిన మోదీ ప్రభుత్వం ప్రజారోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తూర్పుగోదావరిలో 15 జన ఔషధి కేంద్రాలు ఉండగా, రాజమండ్రిలో ఏడు కేంద్రాలు ఉన్నాయని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. ఈ కేంద్రాల్లో అన్ని రకాల రోగాలకు 50 నుంచి 80శాతం తక్కువ ధరకు మందులు లభ్యమవుతాయని అన్నారు. రెండువేల 34 రకాల మందులతో పాటు ఆపరేషన్ కి సంబంధించి 300 పరికరాలు జన ఔషధి కేంద్రాల్లో లభిస్తాయని ఎంపీ పురందేశ్వరి చెప్పారు. బయట షాపుల్లో మందులు ఏవిధంగా పనిచేస్తాయో జన ఔషధి కేంద్రాల్లోని మందులు కూడా అదేవిధంగా పనిచేస్తాయని అన్నారు. డిఎం అండ్ హెచ్ఓ డా వెంకటేశ్వరరావు, జిల్లా డ్రగ్ కంట్రోల్ ఎడి నాగమణి, జిల్లా బిజెపి అధ్యక్షుడు ఫిక్కి నాగేంద్ర, నర్శిపల్లి హారిక, తెలుగుదేశం నాయకులు మత్సేటి శివసత్య ప్రసాద్, మార్ని వాసుదేవ్, కూటమి నాయకులూ, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. తొలుత జన ఔషధి కేంద్రం పరిశీలించిన ఎంపీ పురందేశ్వరి అక్కడ మందులు కొనడానికి వచ్చిన వారి అభిప్రాయాలు అడిగి తెలుసు కున్నారు. బయట షాపులలో, జన ఔషధిలో కొన్న మందులు ఒకేలా పనిచేస్తున్నాయని, పైగా ధర తక్కువని పలువురు ఆనందం వ్యక్తంచేశారు.

## ఎమ్మెల్సీ లాంచనం

తరలివచ్చారు. సో ఈ నెల 13న నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం తరువాత నాగబాబు ఎమ్మెల్సీ అవుతారు. ధృవీకరణ పత్రాన్ని అందుకుంటారు. ఇందులో ఏ మార్పు లేదు. మరి నాగబాబు ఎమ్మెల్సీ అయ్యాక ఏమి జరుగుతుంది అన్నదే చర్చగా ఉంది. నిజానికి నాగబాబుకు మంత్రి పదవి ఆఫర్ ఉంది. అది ఇచ్చిన వారు టీడీపీ కూటమి పెద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు. బ్లాక్ చెక్ లాంటి ఈ ఆఫర్ ని నెరవేర్చుకునేందుకు ఈ నెల 13 తర్వాత ఎపుడైనా నాగబాబుకు చాన్స్ ఉంటుంది. ఎందుకంటే ఆ రోజు నుంచి ఆయన అధికారికంగా ఎమ్మెల్సీ అయినట్లే. ఆరేళ్ళ పాటు ఆయన శాసనమండలిలో మెంబర్ గా ఉంటారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సోదరుడు, జనసేన కోసం ఏళ్ళకు ఏళ్ళు కష్టపడుతున్న నాగబాబుకు పెద్దల సభలో మెంబర్ షిప్ దక్కడం నిజంగా గ్రేట్ అని అంటున్నారు. ఇక నాగబాబు మినిస్టర్ నాగబాబు అయ్యే ముహూర్తం దగ్గరలోనే ఉందని అంటున్నారు. బహుశా ఉగాది వేళ తెలుగు వారి అందరికీ పండుగ వేల నాగబాబు మంత్రి అవుతారు అని అంటున్నారు. సరిగ్గా ఎనిమిదేళ్ళ క్రితం 2017లో ఇలాగే ఉగాది వేళ నారా లోకేష్ ఎమ్మెల్సీగా నెగ్గి మంత్రి అయ్యారు. ఆయన రాజకీయ జీవితం ఆ తరువాత ఎంతగా ప్రవర్ధమానం అయిందో అందరికీ తెలుసు. ఇపుడు నాగబాబుకు కూడా అదే ఆనవాయితీ కొనసాగిస్తారు అని అంటున్నారు. నాగబాబు మంత్రి అన్న దాంతో అయితే సరిపోదు. ఆయనకు ఏ శాఖ ఇస్తారు అన్న చర్చ కూడా మరోటి ఉంది. జనసేనను ఎంతో సమాదరిస్తున్న టీడీపీ నాగబాబుకు మంచి ప్రాముఖ్యత కలిగిన శాఖ ఇవ్వకుండా ఉంటుందా అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. నాగబాబుకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం టీడీపీలో కొందరికి ఇష్టం లేదని ఆయనకు నామినేటెడ్ పదవి ఇస్తారని మీడియాలో రెండు రోజుల క్రితం వార్తలు వచ్చాయి. దాంతో కూటమిలో ఏదో జరుగుతోంది అని అంతా అనుకున్నారు. కానీ అవనీ జస్ట్ పుకారులే అన్నట్లుగా నారా లోకేష్ స్వయంగా వచ్చి నాగబాబు ఎమ్మెల్సీ సభ్యత్వానికి మద్దతు పలికారు. ఇక నాగబాబు మంత్రి పదవి విషయంలో కూడా వేరే విధమైన అభిప్రాయాలు ఎవరికీ ఉండవని అంటున్నారు. సో మినిస్టర్ నాగబాబు అని తరువాత జరగబోయేది ఇదే అని అంతా బల్లగుద్దుతున్నారు. అదన్న మాట మ్యాటర్.

## పెంపొందించడానికి కృషి చెయ్యాలి

డాక్టర్ పద్మ, కేంద్ర కారాగారం ఎస్పీ వసంత కుమారి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమ మహేశ్వరిదేవి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నారీ ఫెస్ట్ 2025, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు ఎంతో విజయవంతంగా జరిగాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక హస్తకళలు, పుష్పాలంకరణ, హెల్తీ బేబీ, మామ్మ మనవరాలు వంటి కార్యక్రమాలకు మహిళల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. 'యాక్సిలరేట్ యాక్షన్'.ఇది లింగ సమానత్వం వైపు వేగంగా, మరింత ప్రభావవంతంగా ముందుకు సాగవలసిన ఆవశ్యకత ఉందన్నారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి 8వ తేదీన ఫిబ్రవరి 1917లో రష్యాలో జరిగిన చారిత్రాత్మక మహిళల సమ్మె జ్ఞాపకార్థం ఐక్యరాజ్య సమితి 1975లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. విభజనలతో సంబంధం లేకుండా వివిధ రంగాలలో మహిళల సహకారాన్ని గుర్తించడానికి, ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం వాదిస్తూ సాధికారతను ప్రోత్సహించడానికి మహిళా దినోత్సవాన్ని ఏటా జరుపుకుంటున్నామన్నారు. లింగ వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేయాలని, సమానత్వాన్ని ఏర్పరచడంలో సహాయపడాలని, మహిళల్లో అంతర్జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని మహిళల కళలను గుర్తించి ప్రోత్సహిస్తు నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయానికి మహిళా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ఉండటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆకాశంలో సగం ఉన్న మహిళలు ఎంత మంది తోటి మహిళలకు సహకరిస్తున్నారు, ప్రోత్సహిస్తున్నారనే విషయాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సమాన హక్కులు కోసం పోరాడుతున్న క్రమంలో తోటి మహిళల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్న అనే అంశాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. మంచి విషయాలను చెప్పడం కంటే ఆచరణాత్మకంగా చూపించడం మేలు అని చెప్పారు. కందుకూరి వీరేశలింగం పంతులు మహిళల హక్కుల కోసం చేసిన కృషిని వివరించారు. వంద మాటలు చెప్పడం కంటే ఒక మంచి పని చేయడం మేలని వీరేశలింగం చెప్పిన మాటలు గుర్తు చేశారు. ఎంపవర్మెంట్ గురించి అవగాహన పెంచుకోవాలని, హక్కుల కోసం పోరాటాలు చేయాలని తెలియజేశారు. సమానత్వపు హక్కును నేటి నుండి అలవాటు చేసుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుగు సాగడం అలవర్చుకోవాలని సూచించారు. నారీ ఫస్ట్ లో భాగంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా. విజయనిర్మల యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో డాడ్ జర్మనీ అంబసీ ఆంటోనిట్ స్టీఫెన్ హాజరై జర్మనీలో ఉన్నత విద్య పరిశోధనలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సహకార ప్రాజెక్టులు రీసెర్చ్ ఆపర్చునిటీస్ పై అవగాహన కల్పించారు. అలాగే రాపర్తి రామా ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ ఆధ్వర్యంలో డా.కె.సుబ్బారావు సహకారంతో ప్రాక్టికల్ యోగ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అలాగే మూడు రోజుల పాటు నిర్వహించిన వివిధ పోటీలల విజేతలకు బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్, ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పద్మ విశ్వనాధుల, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమ మహేశ్వరి దేవి, రాజానగరం ఎం.ఆర్.ఓ. జి.సత్య అనంత లక్ష్మి దేవి, జిల్లా ప్రభుత్వాసుపత్రి పిల్లల వైద్యురాలు ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.


## వైసీపీ ఎమ్మెల్సీలు !

ఎవరి ఒత్తిడికి లొంగి రాజీనామాలు చేయడం లేదని స్పష్టం చేశారు. తమ రాజీనామాలను ఆమోదించాలని వారు కోరారు. అయితే వారి రాజీనామాలను ఆమోదించాల్సింది చైర్మన్. ఆయన వైసీపీ వారు కావడంతో లేట్ అవుతోందని అంటున్నారు. ఈ రాజీనామాలను ఆమోదిస్తే వీరంతా కూటమిలోని పార్టీలలో చేరాలని చూస్తున్నారని అంటున్నారు. మరో వైపు ఈ ఖాళీల నుంచి తమను నిలబెట్టాలని వీరు కోరినా కూటమి పార్టీలు ఏమి చేస్తాయో తెలియదు. ఏది ఏమైనా ఈ ఖాళీలు అయితే కూటమికి లాభంగానే ఉంటాయి. అందుకే ఈ విధగ్నా కొందరిని కూటమి పెద్దలు ప్రోత్సహించారు అని ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయంలో వైసీపీ కూడా తనదైన శైలిలో కొత్త ఎత్తులు వేస్తోంది. ఏ సభ్యుడు రాజీనామా చేసినా చైర్మన్ ఆమోదించాలి. దానిని నిర్దిష్ట కాలపరిమితి లేదు. అది చైర్మన్ విచక్షణ మీదనే ఆధారపడి ఉంటుంది. మరో వైపు చూస్తే కనుక వైసీపీకి ఎన్నికల్లో ఓటమి తరువాత 38 మంది ఎమ్మెల్సీల బలం ఉంటే నలుగురి రాజీనామాలతో అది కాస్తా 34కి పడిపోయింది. వీరి రాజీనామాలు ఆమోదిస్తే కనుక మిగిలిన వారు కూడా క్యూలోకి వచ్చేవారు. అలా మండలిలో టీడీపీ కూటమి బలం పెరుగుతుందని లెక్క వేసుకునే ఇదంతా చేశారని అంటున్నారు. అయితే అసెంబ్లీలో తమకు ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని సభకు హాజరు కాని వైసీపీకి మండలి అతి పెద్ద వేదికగా ఉంది. అక్కడే కూటమి ప్రభుత్వాన్ని ఇరుకునపెడుతోంది. చెప్పాలంటే అక్కడే పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. కూటమిని వైసీపీ తనకు ఉన్న ఆధిక్యతతో నిలదీస్తోంది. చైర్మన్ సైతం వైసీపీకి చెందిన వారు కావడంతో ఆయన వైసీపీకి మైకు బాగానే ఇస్తున్నారు. దాంతో కూటమి మండలిలో ఇరుకునపడుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామాలను ఆమోదిస్తే అత్యధిక శాతం కూటమి వైపు పోతారు. అపుడు మండలిలో వైసీపీకి మెజారిటీ ఉండదు, అలా చైర్మన్ పోస్టు కూడా టీడీపీ కూటమికి వెళ్తుంది. ఇవన్నీ ఆలోచించిన మీదటనే వైసీపీ ఈ కొత్త ఎత్తు వేసింది అని అంటున్నారు. దాంతో ఎపుడో వైసీపీ ఎమ్మెల్సీలు రాజీనామాలు చేసినా అక్కడ ఖాళీలు ఏర్పడలేదు. దాంతో కూటమి ఆశలు తీరలేదు. ప్రస్తుతం అయిదుగురు ఎమ్మెల్సీల పదవీ విరమణ జరిగినా అవన్నీ టీడీపీ వారి పదవులే కావడం విశేషం. దాంతో మండలిలో వైసీపీ బలం అలాగే ఉంది. మొత్తానికి చూస్తే ఇదే పరిస్థితి 2027 దాకా కొనసాగే అవకాశాలు ఉన్నాయి. అంతవరకూ మండలిలో వైసీపీ బలం అలాగే ఉంటుందని అంటున్నారు.



## జన ఔషధి దినోత్సవం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆనందరావు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ఏరియా ఆసుపత్రిలో జరిగిన 7వ జన ఔషధి దినోత్సవం కార్యక్ర మానికి హాజరైన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మట్టా ప్రభాకర్, అధికారి జయ వెంకటలక్ష్మి , పొలమూరి ధర్మపాల్, అధికారి బాబ్జి, నల్లా చిట్టి ,వలవల శివ రావు తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 30 మందికి రూ.24,51,402/-లు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయ్యాయి. చెక్కులను శుక్రవారం మండపేట తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు బాధిత కుటుంబాలకు అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితర్లు పాల్గొన్నారు.





# క్షత్రియుల్లో పేద వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తా

**- క్షత్రియ కార్పోరేషన్ డ్కెరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సత్తిబాబు రాజు**



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర క్షత్రియ కార్పోరేషన్ డ్కెరెక్టర్‌గా అల్లవరం మండల టీడీపీ అధ్యక్షులు దెందుకూరి సత్తిబాబు రాజు తన బాద్యతలు స్వీకరించారు. శుక్రవారం విజయవాడ లో జరిగిన కార్యక్రమంలో ఛ్కెర్మన్ వేగేశ్న సూర్యనారాయణ రాజు (కనకరాజు సూరి) ఆధ్వ ర్యంలో జరిగిన కార్యక్రమంలో దెందుకూరి సత్తి బాబు రాజు డ్కెరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు రాజు మాట్లాడుతూ క్షత్రియ కార్పోరేషన్ ద్వారా క్షత్రియుల్లో ఉన్న పేదవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా ప్రతిభ ఉండి చదువుకునేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న క్షత్రియ విద్యార్థులకు ఆర్థికపరమైన ప్రభుత్వ తోడ్పాటునందిచడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెంపుకు కార్పోరేషన్ ద్వారా కృషి చేస్తానన్నారు. క్షత్రియ కార్పోరేషన్ డ్కెరెక్టర్‌గా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణంరాజు, కార్పోరేషన్ డ్కెరెక్టర్ వేగేశ్న సూర్యనారాయణరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా సత్తిబాబు రాజును స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా ఛ్కెర్మన్ అల్లాడ స్వామినాయుడు తదితరులు అభినందనలు తెలిపారు. పలువురు కూటమి నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు.



## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన

# మున్సిపల్ చైర్మన్ శ్రీదేవిశ్రీధర్



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రామ చంద్రపురం మున్సిపల్ చైర్మన్ గాధంశెట్టి శ్రీదేవిశ్రీధర్ నియోజకవర్గం మహిళలుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు అన్నిరంగా లులో రానించాలని అన్నారు. లింగ బేదాభిప్రాయం లేకుండా పురుషులుతో సమానంగా ప్రస్తుత కాలంలో మహిళలు చాలా ధైర్యంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. మరి ముఖ్యంగా విద్యార్థి దశలో వున్నప్పుడు చాలా ధైర్యంగా,ఉన్నతమైన ఆలోచనలుతో ముందకు వెళ్లాలని తెలిపారు.అలానే చిన్నపిల్లలకు గుడ్ టచ్, బేడ్ టచ్ అనే అంశంపై అవగాహన కలిపించే విధంగా చెప్పాలని తల్లితండ్రులు మరియు టీచర్స్ లు చెప్పాలని కోరారు. ఒక కుటుంబం బాగుండాలి అంటే అందులో మహిళా ప్రాధాన్యత చాలా అవసరం అని,అందుకే అమ్మ స్థానంలో వున్న మహిళా ఆరోగ్యంగా,మానసికంగా దృడంగా ఉండాలని, అందుకు తగిన జాగ్రత్తలుతో పాటు మంచి ఆహారం తీసుకోవాలని తెలిపారు.ప్రపంచ మానవాళి ముందుకు వెళ్ళాలి అంటే మహిళా యొక్క ప్రాధాన్యత చాలా అవసరం ఉందని అందుకే మహిళలు అందరూ నేటి తరానికి రాబోయే తరానికి ఒక శక్తి అని, భూమాతకు వున్న ఓర్పు ఒక్క మహిళలుకె ఉందని అన్నారు. అలాంటి శక్తీ వున్నా ఆడజాతి మీద కొంతమంది మానవ మృగాలు పాలు తాగే పిల్లలును కూడా వదలటం లేదని, అలాంటి వార్తలు వినేటప్పుడు చాలా మనసు ఆవేదనతో బాధ కలుగుతుందని శ్రీదేవి అన్నారు.

అయితే ఇంకా కఠినమైన శిక్షలు అమలు అయ్యేలా అధికార ప్రభుత్వంలో ఏ పార్టీ వున్నా మహిళలుపై దాడులు జరిగిన వెంటనే చిన్న పెద్ద తేడాలేకుండా శిక్షలు అమలు చేయాలనీ అన్నారు.

## కోనసీమ తిరుపతి శ్రీ వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న డి.ఎస్.పి సుంకర మురళీమోహన్

**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కొత్తపేట డిఎస్పి సుంకర మురళీ మోహన్ దర్శించుకున్నారు.దేవస్థానం అధికారులు ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారిని దర్శించుకుని వేద పండితులచే ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.ఆయన వెంట రావులపాలెం రూరల్ సీఐ సిహెచ్.విద్యాసాగర్, ఆత్రేయ పురం ఎస్ఐ ఎస్. రాము, సిబ్బంది ఉన్నారు.



## ప్రపంచ మానవాళి ముందుకు వెళ్ళాలంటే మహిళలదే కీలక పాత్ర

- ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం
- మహిళలు అన్నిరంగాలులో రానించాలి
- మానసిక ధైర్యంతో, దృఢ సంకల్పంతో ముందుకు వెళ్ళాలి




**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో స్థానిక శ్రీ కృతివెంటి పెర్రాజు పంతులు డిగ్రీ కళాశాలలో ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం తెలుగు లెక్చరర్ డాక్టర్ ఎన్.సుజాత కన్వీనర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమం కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మరియు టీచింగ్ డిపార్ట్మెంట్,స్టూడెంట్స్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరిగింది. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా కమల నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ స్టాలిన్ కోడలు అయిన కవిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా కవిత పిల్లలును ఉదేశించి మాట్లాడుతూ ముందుగా జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ,లింగ బేధం లేకుండా మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని పిలుపు నిచ్చారు. అలానే నేను ఒక డాక్టర్ అయినా భార్యగా, అమ్మగా నా కర్తవ్యం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అలానే ఆడపిల్లలు ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎందుకు అంటే మానవాళి మనుగడ ముందుకు వెళ్ళాలి అంటే ఆడవాళ్ల ఆడవాళ్ల పాత్ర చాలా ప్రాముఖ్యమైనది అని అన్నారు.అలానే కాలేజీ డాక్టర్ ఎన్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ డిగ్రీ విద్యార్థినులకు తగు చూచనలు చెప్పుతూ, అనేక అంశాలుపై అవగాహన కల్పించారు. అనంతరం డిగ్రీ విద్యార్థునులతో మహిళ ఆలోచింపజేసే ప్రోగ్రామ్స్ కండెక్ట్ చేశారు. అనంతరం ల్యాబ్రేటరీ బోటనీ లెక్చరర్ సారా మీడియాతో మాట్లాడుతూ,జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు విరించారు.అలానే బాలికల తీసుకోవలసిన జాగ్రత్తల మరియు ఉన్నతమైన స్థానాలులో నిలబడాలి అని అన్నారు. డిగ్రీ విద్యార్థునులుతో ఆకట్టుకునే ప్రోగ్రామ్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వై.కుమారి, డాక్టర్ ఎన్.పద్మజ,డాక్టర్ ఎన్.లక్ష్మి,శోభా రాణి, సారా,వి.గీత,ఎమ్డి. షహజది బేగన్,మీనా మరియు విద్యార్థుల పాల్గొన్నారు.

# క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో పేదలకు వస్త్రాలు పంపిణీ

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్రీస్తు సంఘం, లవ్ అండ్ కేర్ ఎడ్యుకేషన్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ అధ్యక్షతన గురువారం పేదలకు దుస్తులు, అందజేశారు. జరిగిన కార్యక్రమంలో 30 మంది వృద్ధులు, మహి ళలకు వస్త్రాలు, వివిధ గ్రామాలకు చెందిన అయిదుగురు వితంతువులకు, చిన్నారుల విద్య నిమిత్తం రూ.25 వేల నగదు, పోషణకు నిత్యావసర వస్తువులు, ట్రస్ట్ ఆధ్వర్యంలో దొర్కా విడోస్ కుట్టుశిక్షణ కేంద్రం ద్వారా తొలి విడత కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ







కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి నెల పేదవారికి వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు సేవ చేయాలనే ఉద్దేశంతో దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం ఆనందంగా ఉందని, కొంతమంది సంపాదించడం తప్ప సహాయం చేయాలని ఉద్దేశం ఉండదని, దానికి భిన్నంగా ఉన్న టి కిషోర్ కుమార్ ను ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. తనకొచ్చిన సంపాదనలో కొంత భాగం పేదలకు పంచడం ఆనందదాయకంగా ఉందని దేవుడిచ్చిన పిలుపుమేరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఉచితంగా కుట్టుమిషన్లు కూడా అందజేస్తామని నిర్వాహకులు తెలి పారు. అంతేకాకుండా భర్త చనిపోయిన వితంతువులకు చంద్ర మళ్ల విజయకుమార్ భార్య వినీల, వారి ఇద్దరు పిల్లలకు రూ.పది వేల నగదు, నిత్యావసరాలను ఇచ్చారు. తొస్సిపూడికి చెందిన వైరాల సత్యశ్రీ, ఉప్పు వెంకాయమ్మ, సోమేశ్వరానికి చెందిన మరో మహిళకు రూ.5 వేల చొప్పున ఇచ్చారు. అలాగే నూతన దుస్తులు, నిత్యావసరాలు అందజేశారు. అనంతరం భోజన కార్యక్రమాలను నిర్వహించారు. మరో ఉచిత కుట్టు మిషను శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ సభ్యులు టి.నతానియేల్, టి.కిషోర్కు మార్, టి.పి.రత్నం, మందపల్లి కొండలరావు కోరారు. కుట్టుమిషన్లపై శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. త్వరలో కుట్టుమిష న్లను ఉచితంగా అందించనున్నట్లు నిర్వహ కులు తెలిపారు. కార్యక్రమంలో టైలరింగ్ శిక్షకురాలు ఎం. వరలక్ష్మి, శ్రీమంతుల మనీషు, చంద్రమళ్ల రాము, మహిళలు క్రీస్తు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి చిన్నారులకు గుడ్ సీడ్ ఫౌండేషన్ వితరణ

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం దేవగుప్తం అంగన్ వాడి కేంద్రంలోని చిన్నారులకు శుక్రవారం గుడ్ సీడ్ ఫౌండేషన్ వితరణ చూపింది. సర్పంచ్ సాధనాల వెంకట్రావు అధ్యక్షతన శుక్రవారం అంగన్‌వాడి కేంద్రంలోని చిన్నారులకు పాదరక్షలు సాక్స్‌లను గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు కుంచే రమణారావు అందజే శారు. అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారుల విద్య ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని రమణారావు కోరారు.ఈ సందర్భంగా రమణారావు అందిస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో సాధనాల శ్రీను, కాశీ బాలయోగి, విక్రమ్,రత్నకుమార్,కదలి రాజు, బాబి, నేలపూడి సుగంధ కుమార్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు మరియు అంగన్ వాడి సిబ్బంది వరక్ష్మి, మరియమ్మ, రమ్యకృష్ణ, పద్మ, నాగరత్నం, మంగయమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ఆస్తి పన్నులు సకాలంలో చెల్లించండి

- చెత్తను తడి పొడిగా వేరు చేయండి
- కమిషనర్ టీవీ రంగారావు




**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట మున్సిపల్ కమీషనర్ టి.వి.రంగారావు ఆధ్వర్యంలో మెప్మా ఆర్.పిలకు సమీక్షా సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణములో అన్ని వార్డులలో ఆర్.పి.లు మరియు సచివాలయ కార్యదర్శులు టీములుగా వెళ్ళి ప్రజలకు తడి చెత్త మరియు పొడి చెత్త వేరు చేయు విధముగా ప్రజలకు అలవాటు చేయలనీ తద్వారా వచ్చే ప్రయోజనాలు వారికి వివరించాలని మండపేటను స్వచ్ఛా మండపేటగా తీర్చిదిద్దాలని కోరారు. అదే విధముగా ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, కుళాయి పన్నులు వసూళ్ళను టీముల వారిగా సచివాలయ కార్యదర్శులతో కలిసి ఉదయం గం 7:00 లనుండి సూపర్ వైజర్లగా నియమించిన ఆఫీసు సిబ్బంది తో ఫీల్డ్ నకు వెళ్ళి పన్నులు వసూలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సత్తిరాజు, మెప్మా సిఎం ఎం.సుజాత, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పిలు, సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలి

**కడియం, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న పదో తరగతి పరీక్షల్లోమంచి మార్కులు సాధించి, అందరూ ఉత్తీర్ణులై పాఠశాలకి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని గ్రామ ఉప సర్పంచ్ వెలుగుబంటి నాని అన్నారు. కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.సత్య నారాయణ అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు గురువారం వీడ్కోలు కార్యక్రమం జరిగింది. గత నెల రోజులుగా పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట అల్పాహారాన్ని ఏర్పాటుచేసి ప్రోత్సహించిన ఉప సర్పంచ్ ని పదో తరగతి విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొల్లపల్లి సత్యనారాయణ, రఫీయుద్దీన్ సువర్ణవేణి, అక్షయమ్మ, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.





### కోరింగ ఫార్మసీ కళాశాలలో
# ఫార్మసీ ఎడ్యుకేషన్ డే

**తాళ్లరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** మండల పరిధిలోని కోరింగ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించారు. కళాశాలలోని సెమినార్ హాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దున్నా జనార్ధన్ రావు, చిట్టూరి కలికి మూర్తి, ఉంగరాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా కోరింగ ఫార్మసీ కళాశాలకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా శిక్షణ కేంద్రాన్ని కళాశాలకు కేటాయించారని తెలిపారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గోవిందరాజు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



### నేలటూరులో
# అమ్మవారిని దర్శించుకున్న చైర్‌పర్సన్ రాణి

**కపిలేశ్వరపురం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** నేలటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ దుర్గ అమ్మవారిని మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి శుక్రవారం దర్శించుకున్నారు. 14వ వార్షికోత్సవ జాతరలో దుర్గారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మ వారిని దర్శించుకొని పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సేనక్కాయల దొరబాబు, సేనక్కాయల చిన్న రాజు,సూరినేడ్డి శ్రీనివాసు, సేనక్కాయల దుర్గాప్రసాద్, సేనక్కాయల వాసు, బండారు రాజు, గాజుల బాబీ, చికట్ల దత్తుడు, తోట సతీష్,గాజుల రాజు, గాజుల నగేష,సేనక్కాయల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటికి రైతుల కష్టాలు

**- కాకినాడ ఆర్డీవో సమక్షంలో సాగునీటి సరఫరా తక్షణ చర్యలు**



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని పి మల్లవరం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రైతులు గత కొద్ది రోజులుగా సాగుకు మీరు అందడం లేదని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రైతుల సాగునీటి కష్టాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమై రైతులకు సాగుకు నీటిని సక్రమంగా అందించేందుకు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ఆదేశాల మేరకు డివిజన్ మరియు మండల స్థాయి అధికారులు నీటి ఎద్దడి ఉన్న శివారు ప్రాంతాలలో పర్యటించి సాగు నీటిని అందించే దిశగా చర్యలు చేపట్టారు. కాకినాడ ఆర్డిఓ ఎస్ మల్లిబాబు, ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ, కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ, కోరింగ ఎస్సై పి సత్య నారాయణ, తాళ్ళరేవు తహ సీల్దార్ పితాని త్రినాధరావు, డిటి సూరిబాబు, ఆర్ ఐ రామ కృష్ణ, ఏవో ప్రశాంతి శివారు ప్రాంతాలలో పర్యటించగా స్థానిక రైతులు తమ సమస్యలను విన్నవించారు. ప్రతి ఏటా శివారు భూములకు సాగుకు నీరందడం లేదని, దాల్వాలో నీటి ఎద్దడి కారణంగా తీవ్రంగా నష్టపోతున్నామని అధికారులకు రైతులు తెలియజేశారు. గత కొద్దిరోజులుగా పంట పొలాలకు నీరు అందక బీటలు వారి ఎండిపోయిన పరిస్థితులు ఉన్నాయని, ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా సాగుకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పలువురు రైతులు పంట కాలువలో ఇంజన్లు పెట్టి నీటిని తోడేస్తున్నారని అందువల్ల కూడా శివారు ప్రాంత భూములకు నీరు అందడం లేదని వాపోయారు. తక్షణమే స్పందించిన అధికారులు మూల పొలం, గ్రాంటు గ్రామాలలో ఉన్న ఓ ఎన్ జి సి పైపులైను ద్వారా వెళ్లే నీటిని వాల్వ్ ఓపెన్ చేయించి పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఇదిలా ఉండగా పంట కాలువలు అక్రమంగా ఏర్పాటు చేసిన 12 ఇంజన్లను తొలగించి, రైతులు తమ వంతు సమయాల్లోనే నీటిని తోడుకోవాలని లేని యెడల కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల వెంకటేశ్వరరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వేగేశ్న భాస్కర్ రాజు మండల స్థాయి అధికారులు స్థానిక రైతులు ఉన్నారు.

# సృష్టికి మూలమైన స్త్రీ పురుషునితో సమానం

**- శంఖవరంలో మహిళా దినోత్సవ 2 కె రన్**

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ సృష్టికి మహిళా మూర్తే మూలమని, మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానమని, పరిపూర్ణమైన మహిళలు పురుషుల కన్నా ఎక్కువ మానసిక దృఢత్వం కలవారని శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ ప్రశంసించారు. పురుషునితో సమానంగా మహిళలు కూడా సరి సమానంగా సామాజికంగా రాణిస్తూ ఎదుగుతూ ఉన్నారనీ ఆయన వివరించారు. స్త్రీ ఎదుగుదలను స్త్రీ వాదం (ఫెమినిజం)ంగాచూడ కూడదని, ఒకప్పటి కన్న ఆధునిక కాలంలో మహిళలు బాగా అభివృద్ధి చెందడం మనం చూస్తున్న వాస్తవమని రాజీవ్ కుమార్ వివరించారు. భారత ప్రభుత్వ మహిళలు, బాలికల అభివృద్ధి మంత్రిత్వ శాఖ నేతృత్వంలో కాకినాడ జిల్లా మహిళా శిశు సంక్షేమం సాధికారతా సంస్థ, శంఖవరం, రౌతులపూడి మండలాల ఐ.సి.డి.ఎస్. పథకం సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. "జయహో మహిళ" మకుటంతో "చర్యను వేగవంతం చేయండి" అనే నినాదంతో మహిళలు, బాలికలు అందరికీ హక్కులు, సమానత్వం, సాధికారత లక్ష్యంగా 2 కే రన్‌ను నిర్వహించారు. ముందుగా మండలంలోని



అంగన్వాడీ సిబ్బంది, శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినిలు అందరూ స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ప్రాంగణంలో సమావేశం అయ్యారు. బాలికా, మహిళా అభివృద్ధి, వికాసం, హక్కుల పరిరక్షణ కోసం పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వితీయ వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ రాజీవ్ కుమార్ సభికులకు ఉద్దేశించి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. మహిళలు, బాలికల అభివృద్ధి, సంరక్షణ, హక్కుల పరిరక్షణ, సమానత్వం, సాధికారత కోసం నేటి తరం మహళా లోకం చేస్తున్న నిరంతర ఉద్యమాలు భవిష్యత్తు తరం మహిళా సమాజానికి స్పూర్తి నిస్తాయని రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. స్త్రీ ఎప్పుడూ పురుషుల కన్నా మానసికంగా చాలా బలవంతురాలని తాను బలంగా విశ్వసిస్తాను అన్నారు. పురుషులు కేవలం వృత్తి, ఉద్యోగం, వ్యాపారం తదితర విధులను నిర్వహిస్తూ ఉంటే మహిళలు కూడి పురుషుడు మాదిరిగానే వాటన్నింటినీ నిర్వహిస్తూనే మరో పక్క ఎంతో విలువైన కుటుంబ వ్యవస్థ విధులను కూడా అదనంగా నిర్వహిస్తూ పురుషుల కన్నా మిన్నగా నేటి మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించడమే నిదర్శనం అన్నారు.

శంఖవరం, రౌతులపూడి మండలాల శిశు అభివృద్ధి సేవాపథకం అధికారిణి దేవీరత్న పద్మావతి కూడా ప్రసంగించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం నుంచి గ్రామంలో చాలా వరకూ 2కే రన్ జన ప్రదర్శనను నిర్వహించారు. పలు నినాదాలతో కూడిన ప్ల కార్డులను ప్రదర్శించారు. రన్ పొడవునా స్థానికుల సంతకాలను సేకరిస్తూ మహిళా దినోత్సవ ఆవశ్యకత, ప్రాముఖ్యతను ప్రచారం చేసారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.రేవతి, శంఖవరం ఐసిడిఎస్ సెక్టార్ సూపర్ వైజర్ వింజమూరి అరుణశ్రీ, కత్తిపూడి ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ బి.వెంకట రజని, రౌతులపూడి మండల ఐసిడిఎస్ సెక్టార్ సూపర్వైజర్ జానకి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# ముస్లింలకు ప్రాధాన్యత కల్పించాలి

**- జిల్లా టిడిపి మైనారిటీ సెల్‌అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఎమ్మెల్సీల ఎన్నికల్లో ముస్లిం అభ్యర్థికి ప్రాధాన్యత కల్పించాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు.ఈ సందర్భంగా గతంలో కూడా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన మాజీ శాసన మండలి చైర్మన్ ప్రస్తుత ప్రభుత్వమైనార్టీ సలహాదారు ఎంఏ షరీఫ్ ని ఎంపిక చేశారని అలాగే ఈసారి కూడా అదే ఆనవాయితీ కొనసాగిస్తూ ముస్లింలకు. ఎమ్మెల్సీగా అభ్యర్థిత్వాన్ని పరిశీలించి ఎంపిక చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తంచేశారు ముస్లింలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తారని షరీఫ్ అన్నారు.

# చట్టాలపై అవగాహన అవసరం

**కాజులూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చట్టాలపై మహిళలు, బాలికలకు అవగాహన అవసరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కనకరత్నం, మాణిక్యాంబ అన్నారు. గురువారం స్థానిక వినాయక పాఠశాల, గొల్లపాలెం జడ్‌పి పాఠశాలల్లో చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, బాలికల కోసం అనేక చట్టాలు ఉన్నాయని, అయితే కొందరి వల్ల ఈ చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. కావున మహిళలు, బాలికలు చట్టాలపై అవగాహన తెచ్చుకోవాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు హనుమావతి, అన్నవరం, సలాది లక్ష్మీ, నాగమణి ప్రసన్న, వరలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.



# తాళ్ళరేవులో స్థానిక సమస్యలపై సిపిఎం సైకిల్ యాత్ర



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక ప్రజల సమస్యలపై పోరాడేందుకు సైకిల్ యాత్రను తాళ్ళరేవు మండల సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు వచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.సిపిఎం పార్టీ ప్రజా చైతన్య సైకిల్ యాత్రలో చొల్లంగి పేట ఉపాధి కూలీలను కలిసి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుని ప్రభుత్వానికి సమస్య చేరే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రిసిటీ విధానాన్ని, కొత్త ఎలక్ట్రిసిటీ మీటర్లు ఏర్పాటు చేస్తే ప్రజలు ముందుగానే రీఛార్జ్ చేసుకుని మరియు ఉన్నంతసేపు మాత్రమే ఎలక్ట్రిసిటీ ఉంటుందని అందులో ఉన్న డబ్బులు అయిపోయిన పక్షంలో ఎలక్ట్రిసిటీ ఆగిపోవడం వల్ల కలిగే ఇబ్బందుల గురించి ప్రజలకు వివరించారు. ఇటువంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం తలపెట్టిన ఈ సైకిల్ యాత్రకు మండల నలుమూలలనుండి కౌలు రైతు సంఘం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సైకిల్ తో వచ్చి యాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా సిపిఎం నాయకులు,తాళ్లరేవు సిపిఎం నాయకులు టేకుమూడి ఈశ్వర రావు, వళ్ళు రాజబాబు, దుప్పి అదృష్టదీపుడు పాల్గొన్నారు.

# కేవలం గృహ నిర్మాణం మాత్రమే చేసుకుంటున్నాం

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామ గ్రామం ఒకటో వార్డు శుక్రవారం పేటలో అక్రమంగా నిర్మిస్తున్న చర్చి విషయమై అక్కడ ఉన్న, హిందూ బంధువుల పిలుపు మేరకు హైందవ సైన్యం రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ దుర్గాప్రసాద్ ఆదేశాలతో హైందవ సైన్యం కోనసీమ జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి గణేష్, రామచంద్ర రామచంద్రపురం పట్టణ బిజెపి నాయకులు రాఘవేంద్రరావు, ద్రాక్షారామ జనసేన నాయకులు సంపత్, మరియు హిందూ బంధువులు అందరూ కలిసి సంబంధిత చర్చి విషయమై గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు సబ్ ఇన్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ వారికి అలానే మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ అధికారుల సమక్షంలో నిర్మాణాన్ని పరిశీలించడం జరిగింది. అలానే చుట్టుపక్కల ఉన్న హిందువుల అభిప్రాయాలు సేకరించి, నిర్మాణాన్ని చేపడుతున్న యజమానిని



కుటుంబ సభ్యులను పిలిపించి, వారితో లిఖితపూర్వకంగా ఏ విధమైన చర్చి నిర్మాణం చేపట్టలేదని, కేవలం గృహ నిర్మాణం మాత్రమే చేసుకుంటున్నామని, లిఖిత పూర్వక హామీ తీసుకోవడం ద్వారా సమస్యకు పరిష్కారం అయ్యింది.

# జనసేన సభ ఏర్పాట్ల సభ్యునిగా గొర్లి నాగేశ్వరరావు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మార్చి 14వ తేదీన కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించనున్న జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభా ప్రాంగణం ముస్తాబు, ప్రచార సంఘం సభ్యునిగా శంఖవరం మండలం కొత్తూరు జనసేన నాయకుడు గొర్లి నాగేశ్వరావును నియమిస్తూ జనసేన కాకినాడ పార్లమెంట్ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కమిటీలోకి 24 మంది సభ్యులను నియమించగా అందులో ఒకరుగా గొర్లి నాగేశ్వరావుకు కూడా సముచిత స్థానం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ సిఫారసుతో లభించింది. దీంతో జనసేన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు గొర్లి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. తనకు అప్పగించిన ఈ భాధ్యతకు తగిన న్యాయం చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో కమిటీ సభ్యునిగా నియమించినందుకు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇదివరకే విజయవాడ డివిజనల్ రైల్వే వినియోగదారుల సంప్రదింపుల సంఘం సభ్యుడుగా నియమితులై ఆ విధుల్లో కొనసాగుతున్న గొర్లి నాగేశ్వరరావును జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభా ప్రాంగణం ముస్తాబు, ప్రచార సంఘం సభ్యునిగా కూడా నియమితులు కావడం విశేషం.

### వాసన్ ఐ కేర్‌లో మహిళలకు
# ఉచిత కంటి పరీక్షలు

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ..**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడలోని ప్రముఖ నేత్రవైద్యశాల వాసన్ ఐ కేర్ లో మహిళలకు ఉచిత కంటి పరీక్షలు చేయించుకోవచ్చని మార్చ్ 8 వ తేదీ నుండి 12వ తేదీ వరకు మహిళలకు కంటికి సంబంధించిన అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామని,కంటి శుక్ల(కంటిపొర), కంటి నరం రెటీనా, నీళ్ల కా(గ్లకోమా) కు నిపుణులైన కంటి వైద్యులచే కంటి వైద్యం అందిస్తారని, కంటికి సంబంధించిన అన్ని శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకంలో అర్హులైన వారికి ఉచితంగా చేస్తారని తెలిపారు. మహిళా దినోత్సవ సందర్భంగా ప్రతి కుటుంబంలోని మహిళలు ఉచితంగా కంటి వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం వాసన్ ఐ కేర్ కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ వాసన్ ఐ కేర్




బ్రాంచ్ మేనేజర్ స్వామి వందనం తెలిపారు. కంటి పరీక్షలు, శస్త్ర చికిత్సలు చేయించుకోవడానికి వచ్చే మహిళలు తమ పాత మెడికల్ రిపోర్టులతో రావాలని సూచించారు. కంటి పరీక్షలకు ఏమైనా సందేహాలు సమాచారం కొరకు 9392140005 నంబర్ కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, నూకాలమ్మ గుడి ప్రక్కన, పిండాల చెరువు కాకినాడ బ్రాంచ్ లో సంప్రదించాలని బ్రాంచ్ మేనేజర్ స్వామి వందనం మీడియకు తెలిపారు.



## స్థానిక సమస్యలపై
# సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర

**కాకినాడ ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక సమస్యలపై సీపీఎం ప్రజా చైతన్య సైకిల్ యాత్ర శుక్రవారం కాకినాడలోని సుందరయ్య భవన్ వద్ద ప్రారంభమైంది. సీపీఎం నేతలు హరిబాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాద రావు, ఎం.రాజశేఖర్, క్రాంతి, వి.రాజబాబు, రాజా, తదితరులు ఈ యాత్రలో పాల్గొన్నారు. కాకినాడ రూరల్ తూరంగి మీదుగా తాళ్లరేవు మండలం చొల్లంగి, చోల్లంగి పేట, మట్లపాలెం తదితర ప్రాంతాల్లోని దళిత కాలనీలు, వెనుకబడిన ప్రాంతాలలో సిపిఎం నేతలు పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులను వారి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## పశువులకు గాలికుంటువ్యాధి నివారణకు చర్యలు

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ చర్యలలో భాగంగా టీకాలు వేయించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, టిడిపి సీనియర్ నేత చంద్రు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మోదుకూరులో శుక్రవారం పశుసంవర్ధశాఖ ఏడి ఎల్.అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.







# మహిళా దినోత్సవంపై అవగాహనా కార్యక్రమాలు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల ర్యాలీలు , అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఐ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణకై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. విద్యార్థినులు చిన్నతనం నుండి విద్యతో పాటు ఆత్మరక్షణ పెంపొందించు కోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ యం. లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపల్ ఎన్.రమాజ్యోతి, కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుగును నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న మహిళా ఉద్యోగునిలను సత్కరిస్తారన్నారు. కార్యక్రమానికి తెలుగు మహిళలందరూ హాజరు కావలసిందిగా కోరారు. ఆలమూరు: నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వారే వెలుగు రేఖలని ప్రముఖ న్యాయవాది, వెన్నెల సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేమగిరి నరసింహమూర్తి అన్నారు. ములస్థానం జడ్పి ఉన్నత పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా స్వావలంబన సదస్సు సర్పంచ్ లంక వరప్రసాదరావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు భావిశెట్టి తాతాజీ, వార్డ్ మెంబర్ తోట నాగేశ్వరరావు, హెచ్ఎం జి.సీతారామ శర్మ, కార్యదర్శి సిహెచ్.వీరమాత, ఎంఎల్ హెచ్పి సిహెచ్ఓ.హెలెన్, యానిమేటర్స్ సువర్ణ, వనజ, చంద్రకళ, అంగన్వాడీ విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అమలాపురం: సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని జెసి టి.నిషాంతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన సెంటర్ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలతో ఘనంగాగా నిర్వహించిన ర్యాలీనీ ఆమె స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. కార్య క్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, డిఆర్డిఎ మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు.

# అమలాపురంలో ర్యాలీలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పలుచోట్ల ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్ర మాల్లో అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు. సమాజ నిర్మాణం లో సగభాగమైన స్త్రీ సమానత్వమే మన ప్రగతికి మూలమని జెసి టి.నిషాంతి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన సెంటర్ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సంబరాలతో ఘనంగాగా నిర్వహించిన ర్యాలీనీ ఆమె స్థానిక కలెక్టరేట్ వద్ద ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. కార్య క్రమంలో ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, డిఆర్డిఎ మెప్మా సిబ్బంది, పాల్గొన్నారు. కొత్తపేట:విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని కొత్తపేట ఎస్ఐ జి.సురేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్ఐ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణకై అవగాహన కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. కార్యక్రమంలో ఆయన పాల్గొని పాల్గొన్నారు. విద్యార్థినులు చిన్నతనం నుండి విద్య తో పాటు ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థినులు వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ యం. లోకేశ్వరరావు, చాంప్స్ ప్రిన్సిపల్ ఎన్.రమాజ్యోతి, కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు కొత్తపేట పంచాయతీ కార్యాలయం వద్ద ఎంఎల్ఎ బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం జరుగును నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. దశాబ్దాలుగా సేవలందిస్తున్న మహిళా ఉద్యోగునిలను సత్కరిస్తారన్నారు. కార్యక్రమానికి తెలుగు మహిళలందరూ హాజరు కావలసిందిగా కోరారు. ఆలమూరు: నేటి సమాజంలో జాతి నిర్మాణం, సమగ్రత, సామరస్యత, శాంతి పెంపొందించడంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని వారే వెలుగు రేఖలని ప్రముఖ న్యాయవాది, వెన్నెల సోషల్ జస్టిస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వేమగిరి నరసింహమూర్తి అన్నారు. ములస్థానం జడ్పి ఉన్నత పాఠశాలలో ఆయన ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా మహిళా స్వావలంబన సదస్సు సర్పంచ్ లంక వరప్రసాదరావు అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు భావిశెట్టి తాతాజీ, వార్డ్ మెంబర్ తోట నాగేశ్వరరావు, హెచ్ఎం జి.సీతారామ శర్మ, కార్యదర్శి సిహెచ్.వీరమాత, ఎంఎల్ హెచ్పి సిహెచ్ఓ.హెలెన్, యానిమే టర్స్ సువర్ణ, వనజ, చంద్రకళ, అంగన్వాడీ విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీచ్‌ను అందుబాటులో తీసుకురావాలి



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర పరిధిలోని ఎన్టిఆర్ బీచ్ సుందరీకరణ పనులు నెల రోజుల్లో పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ షాన్మోహన్ సగిలి ఆదేశించారు. గురువారం రూరల్ మండలం సూర్యాపేట - ఎన్టిఆర్ బీచ్‌లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న వివిధ కార్యకలాపాలు, బీచ్ క్లీనింగ్, నూతనంగా చేపట్టబోయే వివిధ అభివృద్ధి కార్యకలాపాల పురోగతిపై ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. బీచ్ ప్రదేశాలలో నిర్వహిస్తున్న క్లీనింగ్ పనులు సవ్యంగా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో బీచ్ ప్రాంతానికి వచ్చే సందర్శకులు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించేందుకు అనువుగా బీచ్ పరిసరాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అధికారులు మరింత దృష్టి సారించి నెల రోజుల్లో పనులను పూర్తిచేసి సందర్శకులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. కాకినాడ బీచ్ పార్క్‌కు వచ్చే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పర్యటనలో ట్రైనీ ఐపిఎస్ సుస్మిత, నగరపాలక సంస్థ ఎస్ఇ కామేశ్వరరావు, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, అసిస్టెంట్ టూరిజం అధికారి వి.త్రిమూర్తులు, ఎపిటిడిసి ఎఇ వెంకటేష్, కుడా ఇఇ రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిజినెస్ వాయిస్

# ఎస్‌యూవీ ధర భారీగా పెంపు

జపాన్‌కు చెందిన ప్రసిద్ధ ఆటో మొబైల్ కంపెనీ టయోటా. ఈ కంపెనీ తయారు చేసిన కార్లకు ప్రపంచ వ్యాప్తంగా ఎప్పుడూ డిమాండ్ ఉంటుంది. టయోటా కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా కొత్త కొత్త మోడల్స్‌ను మార్కెట్లోకి వదులుతుంది. ఈ కంపెనీ కొత్త టెక్నాలజీ సాయంతో కార్లను డిజైన్ చేసి తన ప్రత్యర్థులకు ఎప్పటికప్పుడు కొత్త సవాళ్లను విసురుతూనే ఉంటుంది. అలాంటి కంపెనీ భారత్ లో పాపులర్ ఆటోమొబైల్ కంపెనీ మారుతి సుజుకీతో పొత్తు పెట్టుకుంది. అప్పటి నుంచి కంపెనీ వృద్ధి గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం మన దేశంలో భారీ సంఖ్యంలో కార్లను అమ్ముతోంది. కస్టమర్లు కూడా ఈ కంపెనీ కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తిని కనబరుస్తున్నారు. ప్రస్తుతం భారత్ లో టయోటా కంపెనీ అమ్ముతున్న కార్లతో సంగం రీబ్యాడ్జ్ కార్లే. టయోటా కంపెనీ ఖరీదైన కార్లతో పాటు మిడిల్ క్లాస్ వాళ్ల కోసం బడ్జెట్ ఫ్రెండ్లీ కార్లను కూడా తయారు చేస్తుంది. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ సాయంతో తక్కువ ధరలో కార్లను తయారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తుంది. అదే సమయంలో టయోటా కార్లను కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి కంపెనీ షాక్ ఇచ్చింది. టయోటా కారును కొనాలన్న ఉత్సాహంతో ఉన్న వాళ్లు ఇక మీదట కాస్త ఎక్కువ ఖర్చు చేయాల్సి ఉంటుంది. టయోటా కిర్లోస్కర్ మోటర్ మార్చి నెలలో కొన్ని




సెలెక్టెడ్ మోడల్స్ ధరలను సవరించింది. ఈ జాబితాలో భారత్‌లో పాపులర్ అయిన టయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ కూడా ఉంది. అర్బన్ క్రూయిజర్ టైజర్ కొత్త ధర రూ.7.74లక్షల నుంచి రూ.13.04లక్షల వరకు ఉంటుందని కంపెనీ తెలిపింది. ఈ ధరలు ఆ మోడల్ ఎక్స్ షోరూం ధరలు మాత్రమే. టయోటా సబ్ 4మీటర్ ఎస్ యూవీ ధర రూ.5,500వరకు పెంచింది కంపెనీ. ఎస్ ఏఎంటీ, ఎస్ ఏఎంటీ వేరియంట్ల ధరలను రూ.5,500 పెంచారు. టైజర్ అనేది మారుతి సుజుకీ ఫ్రాంచైజీకి టయోటా కంపెనీ రీబ్యాడ్జ్ చేసిన మోడల్. టయోటా అర్బన్ క్రూయిజర్ టైజర్ ను నాలుగు వేరియంట్లలో కొనుగోలు చేయవచ్చు. ఇది 8 కలర్ ఆప్షన్లలో లభిస్తుంది.

## హెల్త్ వాయిస్

## రోజూ గుడ్డులోని తెల్ల సొనను తినడం వల్ల
# ఉన్నతమైన ఆరోగ్య ప్రయోజనాలు



అత్యధిక నాణ్యతతో కూడిన ప్రోటీన్స్ కలిగి అందుబాటులో ఉన్న ఏ ఆహార పదార్థంలో నైనా గుడ్డు ఒకటి. ప్రోటీన్స్ మాత్రమే కాకుండా, గుడ్లలో 18 రకాల విటమిన్లు, మినరల్స్ ఉన్నాయి. దీనిలో కోలిన్, లుటిన్, జేక్సాంతిన్ వంటి మైక్రో పోషకాలు కూడా ఉన్నాయి. గుడ్లు బహుముఖమైనవి, వీటిని అనేక రకాలుగా వండుకోవచ్చు. కానీ, గుడ్డు తెల్లసొన ఆరోగ్యానికి చాలా మంచిది, దీనిని మీ రోజువారీ ఆహారం నుండి తొలగించకూడదని మీకు తెలుసా? గుడ్డులోని ప్రోటీన్లు గుడ్డులోని తెల్లసొనలో సగం కంటే ఎక్కువ ఉంటాయి. గుడ్డు తెల్లసొన రిబోఫ్లేవిన్, సేలేనియంకి మంచి వనరులు. ఇవి 54 మిల్లీగ్రాముల పొటాషియం, 55 మిల్లీగ్రాముల సోడియంని కూడా కలిగి ఉంటాయి. గుడ్డు లోని పచ్చసోన కేవలం 17 క్యాలరీలను కలిగి ఉంది, సాచురేటేడ్ కొవ్వు లేదా కొలెస్ట్రాల్ కలిగి ఉండదు. గుడ్డు తెల్లసొన మధుమేహం కలవారికి లేదా గుండె జబ్బులతో బాధపడే వారికి, ప్రతి ఒక్కరికీ చాలా మంచిది. ఇది రుచిని కలిగి ఉండడమే కాకుండా మంచి పోషకాలను కూడా మెండుగా కలిగి ఉంటుంది. గుడ్డు లోని తెల్లసొనను తినడం వల్ల కలిగి 10 ఆరోగ్య ప్రయోజనాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి: ఒకసారి చూడండి. ఒక గుడ్డులోని తెల్లసొన నలుగు గ్రాముల ప్రోటీన్ తో సమానం. గర్భధారణ స్త్రీ గర్భధారణ సమయంలో గుడ్డులోని తెల్లసొన ఎక్కువ తింటే ఎక్కువ శక్తి వచ్చి త్వరగా అలసిపోకుండా ఉంటారు. అంతేకాకుండా ప్రీ-మెచ్యూర్ తో బిడ్డ పుట్టడం, తక్కువ బరువుతో పుట్టడం వంటి వాటిని కూడా నివారించవోచ్చు. అల్పాహారం కింద ఉడకపెట్టిన ఒక కోడిగుడ్డు మొత్తాన్నీ తిన్నట్టయితే, భోజనం సమయం వరకు కడుపు నిండుగా ఉంటుంది. ఇదులో ఉండే అధిక ప్రోటీన్ల వల్ల ఆకలి వేయకుండా తక్కువ స్నాక్ తో కడుపు నిండుగా ఉండి, అనారోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోకుండా నిరోధిస్తుంది. బలమైన కండరాలకు ప్రోటీన్లు చాలా అవసరం, ఇది గుడ్డు తెల్లసొన తినడం వల్ల మాత్రమే కలుగుతుంది. మీరు నిత్యం వ్యాయామం చేసే వార యితే, మీ వ్యాయామం పూర్తి అయిన తరువాత కోడిగుడ్డు తెల్లసొన ను తినడం చాలా అవసరం, ఇది మీ కండరాల శక్తిని మెరుగుపరుస్తుంది. గుడ్డులోని తెల్లసోనలో కోలిన్ అనే మైక్రో పోషకం ఉండడం వల్ల ఇది డిఎన్ఎ ఏర్పాటులో పాల్గొనే మిథైలేషన్ విధానంలో బాగా సహాయపడుతుంది. గుడ్డు తెల్లసొన నరాలు, మెదడు పనితీరుకు అండగా ఉండి, దిటాక్సిఫికేషన్‌లో కూడా సహాయ పడు తుంది. గుడ్డు తెల్లసొన మైగ్రేన్ సంబంధిత తలనొప్పులు, ఐ క్యాటరాక్ట్లు వంటి కొన్ని పరిస్థితులను నియం త్రించడానికి సహాయపడే రిబోఫ్లేవిన్ని తగినంత మోతాదులో కలిగి ఉంటుంది. గుడ్డులోని తెల్ల సొన గుండె జబ్బులు, డైమేన్షియా, ఎముక లకు సంబంధించిన వ్యాధులను కూడా అరి కడుతుంది. కొలెస్ట్రాల్ ఉండదు గుడ్డులోని తెల్లసొన జీరో కొలెస్ట్రాల్‌ని కలిగి ఉంటుంది. మీరు బరువు తగ్గాలి అనుకుంటే మీ ఆహా రంలో ఎక్కువ గుడ్డులోని తెల్లసొనను జతచేయండి. గుడ్డు తెల్లసొన కొలెస్ట్రాల్, కొవ్వు, క్యాలరీస్ వంటి సమస్యలకు ఒక ఆహార పరిష్కా రంగా పరిగణించబడింది. చర్మ ఆరోగ్యం మెరుగు పడుతుంది గుడ్డులోని తెల్లసొన బైట పొరలో కోల్లెజేన్ ఉంటుంది. కాబట్టి, మీ చర్మ0 ఆరోగ్యంగా ఉండాలి అనుకుంటే, మీ ఆహారంలో కోడిగుడ్డు తెల్లసొనను ఎక్కువగా జతచేయండి. ఇది ముడతల ను నివారించడమే కాకుండా మీ చర్మానికి అవసర మైన పోషకాలను కూడా అందిస్తుంది. అలసటను తగ్గిస్తుంది గుడ్డులోని తెల్లసొన లో ఉండే అనేక ముఖ్యమైన మినరల్స్ మీ శరీరానికి మంచి ప్రయోజనాలను అందిస్తాయి. మీకు అలసట గా, నీరసంగా అనిపిస్తే, ఏదొక రూపంలో గుడ్డు తెల్లసొనను తీసుకోండి. ఉడికించి తీసుకోవచ్చు లేదా బేక్ చేసి తీసుకోవచ్చు. ఎలక్ట్రోలైట్ స్థాయిలను సహాయపడుతుంది.

## సీతానగరం వెలంపేటలో
# ధనమ్మ తల్లి జాతర



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం వెలంపేటలో ధనమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి సారే ఊరేగింపు నిర్వహించారు. ప్రత్యేక ఆకర్షణగా గరగ నృత్యాలు, కోలాటం, మహిళలు బిందెలతో అమ్మవారి ఊరేగింపు సాగించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వెలంపేట గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## తూర్పు గోదావరి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా
# కందిగట్ల అరుణ కుమారి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా కందిగట్ల అరుణ కుమారి నియమితులైనారు. శుక్రవారం అరుణ కుమారి విలేకరులతో మాట్లాడుతూ తనను తూర్పు గోదావరి జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలుగా ఎంపిక చేసినందుకు రాజానగరం నియోజవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు అరుణ కుమారి కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అంకితభావంతో బాధ్యతగా పని చేస్తానని ఈ సందర్భంగా అరుణ కుమారి హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.



## రీ సర్వే,పిజిఆర్ఎస్ సమస్యల
# పరిష్కారం సంతృప్తిగా ఉండాలి

**- కలెక్టర్ ప్రశాంతి**



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ప్రజల నుంచి స్వీకరించిన సమస్యల పరిష్కార విధానంలో కచ్చితంగా మార్గదర్శకాలు పాటించలని,లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేసిన పరిష్కార రికార్డులు భద్రంరచాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు.శుక్రవారం కోరుకొండ తహసిల్దార్ కార్యాలయాన్ని ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, కలెక్టర్ అర్జీలు పరిష్కార విధానం పై రెవెన్యూ సర్వేర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ చేపట్టడంతో అర్జీలు పరిష్కారంలో జవాబుదారీతనం ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలు,వాటిని పరిశీలించి లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తంచేసేలా పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలకు చెందిన పత్రాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.రీ సర్వే సమయంలో ఏటువంటి అంశాలని పరిష్కార విధానాన్ని అడుగగా భూమి కొలతల్లో వత్యాసాలు, జాయింట్ ఎల్పికోరిలేషన్, 22ఏ,దిద్దుబాటుకు సంబంధించిన ఇనాం ల్యాండ్ తదితర వాటికీ సంబంధించి అర్జీలు పరిష్కారం చెయ్యాల్సి ఉంటుందన్నారు. వీటికి సంబంధించి 75 రోజుల్లో పరిష్కారం దిశగా తీసుకున్న చర్యలను రికార్డులు అంద చేయాలని కలక్టర్ఆదేశించారు.

జవాబుదా రీత నం, పారదర్శక విధానంలో ప్రజాసమస్యల పరిష్కార వేదికద్వారా వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్క రించాలని కలక్టర్ ప్రశాంతి అన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా రీ సర్వేకి చెందిన 924 అర్జీలను కోరుకొండ మండలంలో పరిష్కారం చేసినట్లు,వాటికీ అనుసం ధానంగా రికార్డులు అందచేయాల న్నారు. ప్రజలు అర్జీలు పరిష్కారం కోసం సంతృప్తి స్థాయిని పరిగణలోనికి తీసుకోవడం జరుగుతోందన్నారు. అర్జీలు పరిష్కారం చేసినా రీ ఓపెన్ అవుతున్న నేపథ్యంలో అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్, తహసిల్దార్ సుస్వాగతం, రెవెన్యు సర్వేర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ ముందు
# ఆవేదన వెళ్లబుచ్చుకున్న గుడాల భారతి

**- క్షేత్రస్థాయి పరిశీలనకు ఆదేశాలు**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** కోటికేశవరం గ్రామానికి చెందిన గుడాల భారతి తదితరులు నివాస స్థలం వివాదంపై తమకు న్యాయం చేయాలంటూ కలెక్టర్ ప్రశాంతికి తన ఆవేదన వెళ్లపుచ్చుకుంది. శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ ప్రశాంతి రైతుల రీ సర్వే సమస్యలు పరిష్కారం పై సమీక్ష సమావేశం నిమిత్తం విచ్చేశారు. అనంతరం కోటికేశవరం బాధితురాలు భారతి తన నివాస స్థలానికి సంబంధించిన పలు పత్రాలను కలెక్టర్ కి అందజేసింది. గత ఎనిమిది మాసాల నుండి నల్లమాటి వెంకటేశ్వర్లు అధికారులతో కుమ్మక్కై తన కుటుంబాన్ని తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాడని, అన్ని హక్కులు ఉన్న అధికారులు తమకు న్యాయం చేయట్లని తీవ్ర ఆవేదన వెళ్లబుచ్చింది. కలెక్టర్ దస్త్రాలను పరిశీలించిన అనంతరం ఇద్దరు సర్వేర్ లను క్షేత్రస్థాయికి వెళ్లి, వాస్తవాలను పరిశీలించి తనకు తెలియజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణ నాయక్, తాసిల్దార్ సుస్వాగతం తదితరులు పాల్గొన్నారు.

## జనసేన 12వ ఆవిర్భావ
# దినోత్సవం విజయవంతం చేద్దాం బత్తుల



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం కుంభమేళాను మైమరిపించే విధంగా ఉండాలని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్లో కోరుకొండ జన సైనికులు వీర మహిళతో ఈనెల 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడానికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ జనసేన పార్టీ అవినీతి అక్రమాలపై ప్రశ్నించడానికే స్థాపించబడిందని, వైసీపీ ప్రభుత్వాన్ని మట్టి కరిపించిన తర్వాత ఈనెల 14వ తేదీన ఆవిర్భావ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించడానికి అందరు నడిపించాలన్నారు. అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి ఎంపీ ఎమ్మెల్యే సీట్లు తగ్గించుకొని, రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో తమ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య భూమిక పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు. రాజానగరం నియోజకవర్గ అభివృద్ధికి ఐదువేల కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. త్వరలో ప్రతి గ్రామంలో ప్రజా సమస్యల పరిష్కారానికి "పల్లెబాట" కార్యక్రమాన్ని నిర్వహిస్తానన్నారు. అనంతరం జనసైనికులు, వీర మహిళతో ఆవిర్భావ దినోత్సవ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు అడ్డాల శ్రీను, మేడిశెట్టి శివరాం, బదిరెడ్డి దొర, అడపా శ్రీనివాస్, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు ఆదిరెడ్డి భజన బృందంగా పనిచేస్తున్నారు

**- పులి సాగర్ ఆరోపిణ**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** టిడిపి నాయకులే అసలైన నేర చరిత్ర ఉన్న వారనీ వైఎస్ఆర్సిపి నాయకుడు పులి సాగర్ ఆరోపించారు. రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సాగర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో కీలక వ్యవహరిస్తూ 45, 46 డివిజన్లలో ఉన్న నాయకు లందరూ నేర చరిత్ర కలిగిన వారేనని ఆరోపించారు. నేరాలు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి టీడీపీ పెంచి ప్రోత్సహిస్తూ వైఎస్ఆర్‌సిపిపై బురద జల్లాలని ప్రయత్నించడం దారుణంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గోరక్షణపేటలో ఒక యువకుడు రోడ్డు నిర్మాణం వద్ద సరైన సూచికలు పెట్టకపోవడంతో ప్రమాదం జరిగి మృతిచెందాడని, ఇప్పుడు గోదావరిలో పడవ ప్రమాదం జరిగిన ఇద్దరు మృత్యువాత పడ్డారని తెలిపారు. వీటన్నింటికి కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే ప్రధాన కారణమన్నారు. టిడిపి నాయకులు ఆదిరెడ్డి భజన బృందంగా పనిచేస్తున్నారని విమర్శించారు.

## పురుషోత్తపట్నం నుండి రాజమహేంద్రవరం వరకు
# ఏటిగట్టు రోడ్డు మార్గాన్ని ప్రజల సౌకర్యార్థం బాగుచేయాలి

**రాజానగరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి**

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:**
తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం స్వర్ణాంధ్ర ప్రెస్ క్లబ్ నందు రాజానగరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి మీడియా సమావేశం ఏర్పాటు ఆయన మాట్లాడుతూ పురుషోత్తపట్నం రాజమహేంద్రవరం వరకు ప్రస్తుతము ఉన్న రోడ్డు మార్గం కాకుండా అఖండ గోదావరి వెంబడి ఉన్న ఏటిగట్టు రోడ్డు మార్గం ఉందని 1953 సంవత్సరములో కాటవరం వద్ద ఉధృత గోదావరికి వలన గండి పడుట వలన ప్రస్తుతం ఉన్నటువంటి రోడ్డు నిర్మాణము జరిగినదని ఆయన అన్నారు. గతంలో సీతానగరం మండల వాసులకు ఏటిగట్టు రోడ్డు మార్గము ప్రధాన మార్గముగా ఉండేదని ప్రస్తుతము ఉన్నటువంటి రోడ్డుకు ప్రత్యామ్నాయంగా పాత ఏటిగట్టు రోడ్డు మార్గమును పటిష్టపరచి సిమెంటు లేదా తారురోడ్డుగా వేయుట వలన గోదావరి వెంబడి తూర్పువైపున పోలవరము వెళ్ళుటకు మరియు ఒక పర్యాటక కేంద్రముగా అభివృద్ధి చెందుటయే కాకుండా



ప్రస్తుతము ఉన్న సీతానగరం నుండి రాజమహేంద్రవరం రోడ్డుకు ప్రత్యామ్నాయంగానూ మండల ప్రజల ప్రయాణ సౌకర్యార్థం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఏటిగట్టును తారు రోడ్డు లేదా సిమెంటు రోడ్డుగా వేయడం వలన అఖండ గోదావరి ఉధృతంగా ప్రవహించినప్పుడు ఏటిగట్టుకు పరిరక్షణగాను మరియు ఏటిగట్టు ధ్వంసానికి అలాగే ఆక్రమణలకు గురికాకుండా ఉంటుందని ఆయన అన్నారు. దీని వలన దేశంలోనే ఒక అత్యంత సుందరమైన పర్యాటక కేంద్రముగా మండలం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అదేవిధముగా రాబోయే పుష్కరాలకు కూడా భక్తులు ఈ మార్గము గుండా వెళ్ళి పవిత్రస్నానాన్ని ఆచరించుటకు అనుకూలముగా ఉంటుందని అన్నారు. రాజమహేంద్రవరం నుండి పురుషోత్తపట్నం వరకు ఏటిగట్టు రోడ్డు నిర్మాణమునకు తగు నిధులు కేటాయించుటకు రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యులు మరియు రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుపాటి పురందరేశ్వరికి మరియు రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరికి తగిన వినతి పత్రాలను అందిస్తానని వీరన్న చౌదరి అన్నారు. అనంతరం వెల్లంపేట గ్రామానికి చెందిన దనమ్మ తల్లి జాతర మహోత్సవంలో భాగంగా నీరుకొండ వీరన్న చౌదరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి,బిజెపి మండల నాయకులు మద్దాల కొండలరావు,ఓబిసి మండల అధ్యక్షుడు దాసరి సుబ్బారావు,బిజెపి మండల అధికార ప్రతినిధి సాంబేలపు బాలయోగి,ఖండవల్లి సాయి, కాంగ్రేగుల సూర్య ప్రకాష్ రావు, మండల బిజెపి జనరల్ సెక్రెటరీ నాళం లక్ష్మణ్,కరోతి లక్ష్మి, మండల మాజీ అధ్యక్షుడు గూడపాటి జయరాం, తెలుగు మహిళ కోండ్రపు నాగమణి పోసియ్య,కోట కృష్ణకుమారి,వర్రి వీరబాబు,జనసేన వీర మహిళ సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ బృందంతో నేలకోట రామవరపు ఆవను సందర్శించిన
# రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం సమీపములోని నేలకోట దగ్గర ఉన్న రామవరపు ఆవను ఢిల్లీ నుంచి వచ్చిన బృందంతో పాటు రుడా చైర్మన్, రాజానగరం నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి సందర్శించారు. ఈ కార్యక్రమంలో రుడా అధికారులు, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ క్రికెట్ కెప్టెన్ గా
# ఇనుమర్తి, వైస్ కెప్టెన్ గా దండంగి ని ఎంపిక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
ప్రతిష్టాత్మకమైన రాజమండ్రి బార్ అసోసియేషన్ క్రికెట్ టీం కెప్టెన్ గా కడియం మండలం వీరవరం గ్రామనకు చెందిన న్యాయవాది ఇనుమర్తి ప్రభాత్, బార్ అసోసియేషన్ క్రికెట్ టీం వైస్ కెప్టెన్ గా దండంగి అజయ్ కుమార్ ని ఇరువురుని ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరిని రాజమండ్రి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తవ్వల వీరేంద్రనాథ్, సెక్రెటరీ పెళ్లూరి రమేష్,స్పోర్ట్స్ అండ్ కల్చర్ ల సెక్రెటరీ కాశీ శ్రీనివాసరావు,బార్ కౌన్సిలర్ మెంబర్ ముప్పాళ్ళ సుబ్బారావు ఇనుమర్తి ప్రభాత్,దండంగి అజయ్ కుమార్ ని పూల మాలలు వేసి అభినందించడం జరిగింది.

## ఎస్సీ, ఎస్టీ,బిసి ఉద్యోగుల
# కులాలు ఎత్తిచూపరాదు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**



ఉన్నత ఉద్యోగాలలోను, పదవుల లోను పని చేస్తున్న ఎస్సీ, ఎస్టీ,బిసిల కులాలను, మతాలను, వారి వెనుక పడిన ప్రాంతాలను ప్రచారం చేయటం తగదని నేషనల్ హెల్ప్ లైన్ ఎగైనిస్ట్ అట్రాసిటీస్ జిల్లా కౌన్సిలర్ బి.జార్జి ఆంథోని అన్నారు. అది వారి మనోభావాలను, వ్యక్తి గత విలువలను అగౌరవ పరచటమే ఆవుతుందని పేర్కొన్నారు. వారి అభివృద్ధిలో రిజర్వేషన్ ఒక్కటే ప్రామాణికం కాదని, వారి విద్యార్థతలు కూడా ముఖ్యమేనన్నారు. ఇలాంటి సందర్భమే నన్నయ యూనివర్సిటీ వైస్ చాన్సలరు పదవి చేపట్టిన ఆచార్య ప్రసన్నశ్రీ వారికి జరిగిందన్నారు. ఇలాంటివి ఇక ముందు జరగకుండా చూడాలని తెలియజేస్తూ దీనిని ఖండిస్తున్నామన్నారు.

# స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడాలి

**- చిన్నారి గండి ఆర్అండ్ఆర్ కాలనీ స్త్రీలకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలి**

**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్**
దేవీపట్నం మండలం,మంటూరు గ్రామపంచాయతీ పరిధిలోని మూలమెట్ట,మెట్ట వీధి, పెనికలపాడు గ్రామం పోలవరం జాతీయ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం కారణంగా సర్వం ముంపు గురై దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని చిన్నారి గండి గ్రామానికి పోతవరం గ్రామానికి సరిహద్దు భూభాగంలో చిన్నారి గండి ఆర్ అండ్ కాలనీ పేరుతో మూలమెట్ట,మెట్ట వీధి, పెనికిలపాడు గ్రామస్తులు కాలనీకి వచ్చి సుమారు ఐదు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించలేదు అన్నారు.అలాగే సురక్షిత త్రాగు నీరు ఆర్ ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని,ఎంపీపీ పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, 18 సంవత్సరాలు నిండిన వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు చెయ్యాలని అలాగే కుటుంబ ప్యాకేజీగా కాలనీ ఇల్లు కూడా నిర్మించాలని, సబ్ రేషన్ డిపోలు కూడా ఏర్పాటు చేయాలని, డి.పట్టా భూములకు, కొండపోడు భూములకు నష్టపరహారం చెల్లించాలని, యువతీ యువకులకు చేతి వృత్తి ట్రైనింగ్ ఇచ్చి ఐ.టి.డి.ఏ



ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని మొదలైన సమస్యలపై అధికారుల దృష్టికి వినతి పత్రాలు ద్వారా తీసుకెళ్లినప్పటికీ నేటికీ సమస్యలు పరిష్కారం కాదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా అయిన చిన్నారి గండి ఆర్ అండ్ ఆర్ కాలనీ మూలమెట్ట,మెట్ట వీధి పెనికిలపాడు స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేయాలని ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, యలగాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోని చీకటి కోణాలను ఎలా నివారించాలి..
# విద్యార్థులకు అవగాహన

**- సైబర్ మోసాలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి**
**- సి.ఐ.డి అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
మహిళ దినోత్సవం సందర్భంగా రాజమండ్రి సిఐడి అదనపు ఎస్పీ వారి ఆధ్వర్యంలో మహిళ సమస్యలపై సైబర్ అవగాహన సదస్సు..సైబర్ నేరాలుకు మొబైల్ ప్రధాన సాధనమని, మొబైల్ తోపాటు, పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని, సైబర్ నేరగాళ్లు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారని, రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయ అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ అన్నారు. రాజమండ్రిలోని సిఐడి సైబర్ క్రైమ్ సహకారంతో , ఎస్.కె.వి.టి ప్రభుత్వ కళాశాల మహిళా సాధికారత విభాగం వారు అంతర్జాతీయ మహిళ దినోత్సవం 2025 సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ వర్క్‌షాప్ లో బీ అవేర్, బి సెక్యూర్ పేరుతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ, డిజిటల్ ప్రపంచంలోని చీకటి కోణాలను ఎలా నివారించాలనే దానిపై, చక్కని చిట్కాలను అందిస్తూ, లింగ సున్నితత్వంపై ఆమె అద్భుతమైన ప్రసంగం చేశారు. విద్యార్థులు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె




కోరారు. ఈ సభకు అధ్యక్షత వహించిన, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రమణ మూర్తి మాట్లాడుతూ, ఆన్‌లైన్ గోప్యత భద్రతా చర్యలు , సైబర్ నేరాలను గుర్తించడం, నివారించడం, చట్టపరమైన చిక్కులులాంటి అంశాల పట్ల ఈ సదస్సు ప్రతి విద్యార్థికి ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. సిఐడి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత సైబర్ క్రైమ్ ల్యాండ్‌స్కేప్ ప్రాముఖ్యతను చెప్పారు. సైబర్ నేరాలను ఎలా సమర్థవంతంగా ఎదుర్కోవాలనే దానిపై, కేస్ స్టడీలను అందించారు. సిఐడి ఇన్స్పెక్టర్ ఏ ఎల్ ఎస్ రవి కుమార్ మాట్లాడుతూ, మహిళలపై నేరాలు, లైంగిక వేధింపులు మరియు గృహ హింస గురించి వివరంగా చర్చించారు.సమాజం స్త్రీలను గౌరవించి, వారి పట్ల తగిన సత్ప్రవర్తనను కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కళాశాల పూర్వ విద్యార్థి, సబ్-ఇన్స్పెక్టర్ డీజే విష్ణువర్ధన్, మాట్లాడుతూ తన విద్యార్థి జీవితంలోని వ్యక్తిగత విశేషాలను పంచుకుంటూ విద్యార్థులకు ప్రేరణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో సిఐడి ఇన్స్పెక్టర్ కె. కృపానందం,ఎం.రమేష్ బాబు, జే.జే.రత్న ప్రసాద, సి.ఐ.డి ఎడ్మిన్ ఎండి గౌస్ మొహిద్దిన్, మరియు సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ అండ్ అకడమిక్ కోఆర్డినేటర్ జి. శరత్ బాబు ప్రారంభోప న్యాసం చేశారు.ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై స్వర్ణ శ్రీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ జి.కోటమ్మ,ఇతర సెల్ సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించారు.

# 104 వైద్య సేవలను గ్రామస్తులుఅందరు
# వినియోగించుకోవాలి- డాక్టర్ రాజీవ్



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, ప్రతినెల మొదటి శుక్రవారం రోజు 104 వైద్య సేవలను కూనవరం గ్రామస్తులు వినియోగించుకోవాలని డాక్టర్ రాజీవ్ తెలిపారు. కూనవరం గ్రామంలో ప్రతి నెల మొదటి శుక్రవారం రోజున 104 వాహనం ద్వారా గ్రామస్తులకు వైద్య సేవలు అందించబడతాయని, ఈ వైద్య శిబిరంలో అనారోగ్యంగా ఉన్న వారికి పరీక్షలు జరిపి, తగిన మందులు ఇవ్వబడునని డాక్టర్ రాజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఏం మల్లేశ్వరి,ఎం ఎల్ హెచ్ పి పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రత్తయ్య, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

# నారాయణ టౌన్ అబాకస్,కహనియా- కా-కర్వాన్ పోటీలు



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక ఆర్యాపురం నారాయణ ఇ-టెక్నో ఆంగ్ల మాధ్యమిక పాఠశాలలో ఎ.జి.యమ్.ఎస్.కె అలిషా అధ్యక్షతన కహనియా- కా-కర్వాన్, అబాకస్ పోటీలను అద్భుతంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డి.ఎస్.పి సి.హెచ్ వసంత కుమారి,ఎం.విజయలక్ష్మి(జె.జె.బి),ఎన్విరాన్మెంట్, ఎస్. డబ్ల్యూ. ఎమ్. ఎక్సుర్ట్ ఎ.పి అర్బన్ రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ సయ్యద్ సిద్ధికా, టబాజమ్, ఇ-కిడ్జ్ డిపార్ట్మెంట్ ఆర్ అండ్ డి హెడ్ సుస్మిత రాజ్, ఈ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ వినూత్నమైన కార్యక్రమాలను రూపొందించడంలో పేరెన్నిక గన్న సంస్థలు నారాయణ విద్యాసంస్థలని, విద్యార్థులకు చిన్న వయసు నుంచే ఆశ్చర్యకరమైన కథలను సునాయాసంగా చెప్పడం, అబాకస్ ను ఉపయోగించి గణన యంత్రంతో సమానంగా గణన చేయడం అభినందిం చవలసిన విషయమన్నారు. క్లస్టర్ ప్రిన్సిపల్ నీరజ, ప్రిన్సిపల్స్, కో-ఆర్డినేటుర్లు, ఏ.ఓ లు అకడమిక్ డీన్లు, స్మార్ట్ స్కిల్స్ సిబ్బంది,ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్, మెడల్, సర్టిఫికెట్స్ తో ఘనంగా సత్కరించారు.



# మార్చి9న జరిగే రాష్ట్ర ఆదివాసి
# జె ఏ సి విస్తృత సమావేశాన్ని జయప్రదం చెయ్యండి

**ఆదివాసీ చట్టాలు,జీవోలను పకడ్బందీగా అమలు చేయాలి**
**ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి చింతూరు డివిజన్ కమిటీ.**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జె ఏ సి వార్షిక ఉద్యమ కార్యాచరణ పై మార్చి 09 న జరిగే రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చెయ్యాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్ పిలుపునిచ్చారు. ఆదివాసీ జేఏసీ చింతూరు డివిజన్ చైర్మన్ జల్లి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రమ్ లో రోజురోజు ఏజెన్సీ ప్రాంతంలో చాపకింద నీరుల గిరిజనేతరల వలసలు పెరుగుతూ ఆదివాసీ సమాజాన్ని అణచివేస్తున్నారని, మా ప్రాంత సంపదను అక్రమంగా దోచుకుంటూ, పక్కలో బల్లెంల ఉంటూ మన చట్టాలను మన ప్రజా ప్రతినిధులతోనే తొలగించే విధంగా కుట్ర చేస్తున్నారని, ఈ విధానాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. అలాగే ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి JAC కమిటీలను బలోపేతం చేసుకుంటూ.. 1. షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకాలు చట్టం. 2. TAC ఏర్పాటు, TAC భవన్ నిర్మాణం. 3. LTR చట్టం పటిష్టంగా అమలు చేయాలి – SDC(TW) కార్యాలయంలో పూర్తిస్థాయి సిబ్బంది ని నియమించి వారితో పని చేయించాలి. 4. పోలవరం నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించి, పునరావాసం కల్పించినప్పుడే వారిని తరలించాలి. భూ సేకరణ లో జరిగిన అక్రమాలపై ప్రత్యేక విచారణ కమిషన్ వేయాలి. 5. PESA భవనాలు నిర్మించాలి మరియు నిధులు కేటాయి ంచాలి. వంటి మొదలగు డిమాండ్లతో ఉద్యమ కార్యాచరణ రూపొందించడం జరుగు తుందని స్పష్టం చేశారు. ఈ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశానికి రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు శ్రీకాకుళం, మాన్యం, అల్లూరి, ఏలూరు జిల్లా కమిటీ సభ్యులు, మరియు చింతూరు డివిజన్ కమిటీ సభ్యులతో పాటు ముంపు మండల కమిటీ బాద్యులు సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు సోడే. నారాయణ, జేఏసీ నాయకులు మోసం. సీతారామయ్య, రామకృష్ణ,రాజు, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## 11 వ తారీకు నుండి జరిగే ప్రజా చైతన్య యాత్రను
# జయప్రదం చేయండి-సి పి ఏం పార్టీ



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా,కూనవరంమండలం లో పోలవరం ఏ ఒక్క నిర్వాసితుడి పేరు తొలగించిన ఊరుకునేది లేదని, మునిగే ప్రతి గ్రామాని మొదటి కాంటూర్లో చేర్చాలని, పోలవరం నిర్వాసితులకు పునర్వాసం కల్పించాకే పోలవరం ప్రాజెక్టు నిర్మించాలిని, పోలవరం నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధమని, నిర్వాసితులని అన్యాయం చేస్తే చూస్తూ ఊరు కోమని, కూనవరం మండలంలో 11 వ తారీకు నుండి జరిగే ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయంలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ ఈరోజు పార్టీ కార్యాలయంలో తెల్లం తమ్మయ్య అధ్యక్షన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఫస్ట్ లిస్ట్ సెకండ్ లిస్ట్ పేర్లతో ప్రజలను గందరగోళ పరుస్తున్నారని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికే 41 కాంటూర్ పేరుతో ఫస్ట్ పేస్ సెకండ్ ఫ్లేస్ అంటూ ప్రజలు మభ్యపెట్టి కాలయాపన చేస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా సర్వం కోల్పోయిన పోలవరం ప్రాజెక్టు నిర్వహి తులకు న్యాయం చేయకపోతే నిర్వాసితులందరూ కలిసి ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య మడకం నాగమణి మండల కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఏపీఎంఎఫ్ ఆధ్వర్యంలో
# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిధిగా పాల్గొన్న విశాఖనగర పోలీస్ కమిషనర్ సతీమణి శుభశ్రీ బాగ్చి**




**విశాఖపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి ఆదేశాల మేరకు ఏపిఎంఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వాల్మీకి నాగరాజు, ఉపాధ్యక్షురాలు లత,ఏపీఎంఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు కిరణ్ కుమార్, సురేష్, విశాఖ జిల్లా ఏపీఎంఎఫ్ కార్యవర్గ బృందం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విశాఖపట్నం,విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విశాఖ నగర పోలీస్ కమీషనర్ సతీమణి శుభశ్రీ బాగ్చీ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో నైపుణ్యాన్ని సాధిస్తున్నారని, అయినప్పటికీ ప్రస్తుత సమాజంలో కొంత మంది మహిళలు వివిధ సమస్యలతో సతమతమవుతున్నారని, ఆత్మ స్థైర్యాన్ని కోల్పోకుండా తనను తాను సంరక్షించుకుంటూ ఒక శక్తిగా తనను తాను మలుచుకుని ఆర్థికంగా, సామాజికంగా అన్ని విషయాల్లో నిలదొక్కుకుని ముందుకు సాగాలన్నారు.మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇటీవల మహిళా జర్నలిస్ట్ సంఘాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా జర్నలిస్టులను శాలువా కప్పి మెమొంటోలను అందజేసి సత్కరించారు.

మీడియా తరపున మహి ళలకు న్యాయం జరిగే విధంగా అన్ని విధాలా మహిళా జర్నలిస్టులు అండగా ఉండాలని ఆకాం క్షించారు. అనంతరం కేక్ కట్ చేసి మహిళలకు పంచిపెట్టారు.

# భగవంతుడు జన్మనిస్తే..వైద్యులు పునర్జన్మ నిచ్చారు

**- నిడదవోలు పీఎంపీలచే ఘనంగా మహిళా దినోత్సవం మహిళ మూర్తులకు సత్కారం**



**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పి.యం.పి అసోసియేషన్) నిడదవోలుశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిడదవోలు సామాజిక ఆరోగ్య కేంద్రం నందు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎఫ్ఏ ఫెయిజ్ అన్సారీ చేతుల మీదుగా ఎంతో ఓర్పుతో,సహనంతో, మానవతాదృక్పథంతో వైద్యసేవలు అందిస్తున్న గైనకాలజిస్ట్ డాక్టర్ అస్మత్,దంత వైద్యనిపుణురాలు డాక్టర్ సుస్మారాణి, జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ జానకీ ప్రియ, డాక్టర్ రెహానా లను,విశేష సేవలందిస్తున్న మహిళా వైద్య సిబ్బందిని, మహిళా సెక్యూరిటీ శానిటరీ సిబ్బందినీ వారి సేవలను గుర్తించి వారికి ఆత్మీయ జ్ఞాపికలతో సత్కరించి సన్మానించారు,అలాగే తాడిమళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే ఆశాలతను,హాస్పిటల్ మహిళా వైద్య సిబ్బందిని గౌరవం సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు మాట్లాడుతూ భగవంతుడు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ నిస్తారని,నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు బాగా జరుగుతున్నాయని, పేద ప్రజలకు సైతం వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలకు గ్రామీణ వైద్యులు సైతం ఇక్కడికే రిఫర్ చేస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా వైద్య వృత్తి లో ఉన్న వైద్యురాలులందరూ ప్రజల ఆరోగ్య సంరక్షణ లో నిస్వార్థంగా సేవలందిస్తున్నారని వైద్య బృంద సేవలను కొనియాడారు. జిల్లా కార్యదర్శి పీ.దేవానందం మాట్లాడుతూ మహిళ దినోత్సవం నాడు మహిళా మూర్తులను గౌరవించుకోవడం మనందరి భాధ్యత అని అన్నారు. జిల్లా కోశాధికారి పి.చిన్ని, నిడదవోలు డివిజన్ అధ్యక్షులు పోతుల సత్య వరప్రసాద్, కార్యదర్శి పాండ్రాకుల వీర వెంకట సత్యనారాయణ, కోశాధికారి పేరూరి దాన శంకరం, నైదాని పందు, సత్యనారాయణ మూర్తి, శ్రీనివాస్, సునీల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమానికి సహకరించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫెయిజ్ అన్సారీ,సూపర్వైజర్ అబ్బాస్ తదితర సిబ్బందికి పి.యం.పి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు

## ఆదిత్యలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో
# మహిళా రక్షక్ టీం కు సత్కారం

**- మహిళలు ధైర్యంగా ఉండాలి అదే మన లక్ష్యం**





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా రక్షక్ టీం ని ఆహ్వానించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆదిత్య ప్రిన్సిపాల్ సిహెచ్.ఫణి కుమార్,డాక్టర్ బి హెచ్ వి.రమాదేవి నిర్వహణలో జరిగింది.యత్ర నార్యస్తు పూజ్యంతే తత్ర దేవతా! అంటూ పూర్వం నుండి ఆదిశక్తి అయిన జగన్మాత బ్రహ్మ విష్ణు మహేశ్వర కన్నా ఎంత గొప్పదో, వాదోపవాద చర్చలలో గార్గి, మైత్రేయి గెలిచిన విధానాన్ని,గణితంలో శకుంతలా దేవి లీలావతి ,మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ, కిరణ్ బేడీ, ఫ్రెంచ్ దేశానికి చెందిన జోన్ ఆర్ ఆర్క్ ల యొక్క గొప్పతనాన్ని, తెలుపుతూ, సీత సావిత్రి అనసూయ లోపాముద్ర సుమతి వంటి శక్తివంతమైన మహిళల గురించి తెలియజేస్తూ, నేడు వాణిజ్య వ్యాపార ఉద్యోగాలలోనే గాక అన్ని రంగాలలోనూ ఎలా మహిళలు ముందుకు దూసుకుపోతున్నారో డా. బిహెచ్వి రమాదేవి తెలియజేశారు. తన ఆదిత్య డిగ్రీ కళాశాలలో కూడా అమ్మాయిలే 12 ,13 ఉద్యోగాలు సంపాదించడం గురించి ఈ సందర్భంగా తెలిపారు.ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఆధారపడకుండా స్వీయ రక్షణలో నైపుణ్యం సంపాదించాలని, ప్రతి విషయంలోను జాగ్రత్తగా ఉండాలని, గాంధీ మహాత్ముడు అర్ధరాత్రి స్వతంత్రం మహిళలకు కావాలి అన్నందుకు అర్ధరాత్రి తిరగవలసిన అవసరం లేదని, ప్రతి విషయాన్ని తల్లిదండ్రులతో చెప్పుకోవాలని తల్లిదండ్రుల కంటే మంచి మిత్రులు ఎవరూ ఉండరని, సిగ్గుపడి ప్రమాదాలు కొని తెచ్చుకోకూడదని ఆమె తెలియజేశారు. మహిళా రక్షకు టీం కి చెందిన నాగలక్ష్మి మేడం గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మనకు తెలుస్తుందని , ఆదిత్య డిగ్రీ కళాశాలలో అమ్మాయిలకు డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ప్రిన్సిపాల్ సిహెచ్ ఫణికుమార్ ఎస్ కె ఎన్ రెహమాన్ లు,విషయ యాప్ గురించి పిల్లలకు అవగాహన కలిగించడం, షీ టీం సాయం తమ మహిళా రక్షక టీం సాయం తీసుకోవడం గురించి ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారో వివరించారు. ప్రతి ఒక్కరూ వస్త్రాల దగ్గర నుండి, ఒకరిని ముట్టుకునే విషయంలో కూడా చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. అదే టీం కి చెందిన భాను మాట్లాడుతూ మహిళలు ధైర్యంగా ఉండాలని మన లక్ష్యం తప్ప మరేమీ కనపడకూడదని అనుకున్నది సాధించి సరైన జీవిత భాగస్వామిని.ఎంపిక చేసుకొని ఎంతో సంతోషకర మైన జీవితం గడపాలని, అవసరమైతే సర్దుకుపోవాలని కూడా ఆమె తెలియజేశారు. ప్రసన్న మాట్లాడుతూ ఉద్యోగాలు సంపాదించడం విషయంలో కానీ నిర్ణయాలు తీసుకోవడంలో కానీ ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకూడదని, ప్రతి విషయంలో ముందుండాలని దరఖాస్తులు పూర్తి చేయడం దగ్గర నుండి అన్ని విషయాలు నేర్చుకోవాలని అంతేకాకుండా స్వీయ రక్షణకు కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరిని పడితే వారు నమ్మకూడదని, ప్రతి విషయంలోనూ చాలా జాగ్రత్తగా వ్యవహరించి జీవితాన్ని అందంగా తీర్చిదిద్దుకోవాలని, మంచి జరిగినా చెడు జరిగినా ప్రతిదీ ధైర్యంతో ఎదుర్కోవాలని, మహిళలు దేనికి తక్కువ కాదని చిన్న పెద్దా అనే భేదం లేకుండా అన్ని నోటిఫికేషన్లకు దరఖాస్తు చేసి నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని, చక్కని కుటుంబ వ్యవస్థతో సమాజానికి, తక్కువ స్థాయిలో ఉన్న మహిళలకు అండగా నిలబడాలని ఆమె ఆవేశపూరితమైన ఉపన్యాసం చేశారు. ఏబీవీపీ సత్య మాట్లాడుతూ ఝాన్సీ లక్ష్మీబాయి లా ధైర్యంగా దూసుకు వెళ్లాలని, ఒక మహిళ శక్తివంతమైనదైతే ఆ కుటుంబం మొత్తం శక్తివంతంగా ఉంటుందని, మన సంస్కృతిని సంప్రదాయాలను మరచిపోకూడదని శివాజీ, అతని పుత్రుడు శంభాజీ జీల త్యాగశక్తి తెలియజేశారు. షీ టీం సభ్యులు జ్యోతి సావిత్రి తో పాటు మోహన్, ఏబీవీపీ కి చెందిన భాను కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం విశేషం. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ జి వి ఎస్ నాగేశ్వరరావు డాక్టర్ బి హెచ్ వి రమాదేవి ,కె.మహేశ్వరి పూలుకొండ సాయి తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీని గౌరవిద్దాం..
# ఆమెకు సంరక్షణగా ఉందాం

**తల్లిగా,సోదరిగా,భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలో నడిపించేది మహిళ**
**అంతర్జాతీయ మహిళ దినోత్సవ వారోత్సవాల్లో పోస్టర్ ఆవిష్కరణ**
**జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ,జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అంతర్జాతీయ మహిళ దినోత్సవ వారోత్సవాలు సందర్భంగా మానవహారంతో చైతన్య కలగాలని పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పోస్టర్ ప్రదర్శన అవగాహన ర్యాలీనీ శుక్రవారం సాయంత్రం స్థానిక రాజమండ్రి సరస్వతి ఘాట్ నుంచి శ్యామల టాకీస్ సెంటర్, స్వాతంత్ర్య సమర యోధులు పార్క్,కోటిపల్లి బస్ స్టాండ్ వరకూ నిర్వహించారు. ముఖ్య అధితులుగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత , జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ,డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి ఎస్ శ్రీలక్ష్మి, మహిళ శిశు సంక్షేమ అధికారి, స్వచ్ఛంధ సంస్థలు,ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, మహిళలూ, ఇతర శాఖల అధికారులు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలను ఉద్దేశించి వారి సందేశాన్ని అందించారు.స్త్రీని గౌరవిద్దాం.. ఆమెకు సంరక్షణగా ఉందాం... తల్లిగా,సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలో నడిపించేది మహిళ అని అన్నారు.

## పొదిలి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ
# నూతన అధ్యక్షుల నియామకం

**నూతన రథసారథులుగా ఎన్నికైన కొట్టు వరప్రసాద్ ముల్లా జిల్లాని భాష**

**పొదిలి, విశ్వం వాయిస్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ నూతన పొదిలి మండల అధ్యక్షుడు గా పార్టీ సీనియర్ నాయకులు కొట్టు వరప్రసాద్, అలాగే పోదిలి పట్టణ నూతన అధ్యక్షుడుగా పంచాయతీ రాజ్ విశ్రాంత ఉద్యోగి ముల్లా జిలానీ భాషలను ఏపీ సి సి చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి నియమిస్తూ పంపిన జాబితాను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నిన్న ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన విలేకర్ల సమావేశం విడుదల చేశారు. పొదిలి మండల ,పట్టణ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కోట్టు వరప్రసాద్, ముల్లా జిల్లాని భాష లు మాట్లాడుతూ మండలంలో అలాగే నగర పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి తమ వంతు కృషి చేస్తామని తమ మీద నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి కి జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా కి వారు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పొదిలి మండల, పట్టణ నూతన రథ సారథులుగా ఎన్నికైన కొట్టు వరప్రసాద్, ముల్లా జిలాని భాషలకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.





సినీ వాయిస్ CINEMA



## గోల్డెన్ లుక్‌తో
# మెగా లావణ్య

లావణ్య త్రిపాఠి మరోసారి తన గ్లామర్‌తో నెట్టింట హీట్ పెంచేసింది. మెగా కోడలుగా మారిన తర్వాత ఆమె లైఫ్‌స్టైల్ మరింత హైలైట్ అవుతోంది. రీసెంట్‌గా ఆమె షేర్ చేసిన గోల్డెన్ గౌన్ ఫోటోలు వైరల్‌గా మారాయి. మెరుస్తున్న డిజైనర్ అవుట్‌ఫిట్‌లో స్టన్నింగ్ లుక్‌తో అదరగొట్టిన లావణ్య, తన అందంతో మైమరపించింది. గోల్డెన్ కలర్ గౌన్, డీప్ నెక్ డిజైన్, సాలిడ్ ఫిట్‌తో కటౌట్‌గా మెరిసిపోతూ ఫుల్ గ్లామ్ టచ్ ఇచ్చింది. మెగా ఫ్యామిలీలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత లావణ్య కెరీర్ కాస్త స్లో అయినా, సోషల్ మీడియాలో మాత్రం ట్రెండ్ అవుతూనే ఉంది. వరుణ్ తేజ్‌తో మ్యారేజ్ తర్వాత మరింత బ్యూటీఫుల్ లుక్స్‌తో కనిపిస్తూ, ఫ్యాషన్ గేమ్‌ని ఓ లెవెల్‌కి తీసుకెళ్లింది. తాజా ఫోటోషూట్‌లో ఆమె క్లాసీ మెకప్, వేవీ హెయిర్‌స్టైల్, స్మోకీ ఐ మేకప్‌తో రెడ్ లిప్‌స్టిక్ టచ్.. ఒక పర్ఫెక్ట్ గ్లామరస్ ఏంజెల్ లా తయారైంది. ఇక ఈ ఫోటోలను చూసిన నెటిజన్లు, అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. 'మెగా కోడలు స్టన్నింగ్, గోల్డ్ గర్ల్' అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవల వెబ్ సిరీస్ 'మిస్ పర్‌ఫెక్ట్'తో ప్రేక్షకులను ఆకట్టుకున్న లావణ్య.. ఇప్పుడు 'సతీ లీలావతి' సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయడానికి రెడీ అవుతోంది. భీమిలి కబడ్డీ జట్టు ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీపై మంచి అంచనాలున్నాయి.



చరణ్ - సుకుమార్ కాంబినేషన్‌లో పుష్ప 2 కంటే ముందే ఓ ఒక ప్లాన్ అయ్యింది. కానీ రంగస్థలం తర్వాత ఇరువురూ వేర్వేరు ప్రాజెక్టులతో బిజీ అవ్వడంతో ఈ సినిమా ఆలస్యం అయ్యింది. మధ్యలో రామ్ చరణ్ కోసం పూర్తిగా డెడ్‌కేట్ అయ్యాడు. మరోవైపు సుకుమార్ పుష్ప సిరీస్‌ను ప్రారంభించి, అది యావత్ భారతదేశంలో భారీ హిట్ అయ్యింది. ఇప్పుడు ఇద్దరూ మరో స్థాయికి వెళ్లిన తర్వాత మళ్లీ కలిసి పని చేయబోతున్నారు. దీంతో ఈ సినిమా

## సుక్కు - చరణ్.. లక్కీ హీరోయిన్ ఎవరో?

ప్రాముఖ్యత, స్థాయి కూడా తక్కువగా ఉండదని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సినిమాను పాన్ ఇండియా మార్కెట్‌ను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేస్తున్నట్లు సమాచారం. కంటెంట్ పరంగా ఇది అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకునేలా ఉండబోతోందట. అయితే ఇందులో హీరోయిన్ ఎవరన్నదానిపై తెగ చర్చ జరుగుతోంది. ప్రస్తుతం సమంత పేరు బలంగా వినిపిస్తోంది. రంగస్థలంలో రామ్ చరణ్ - సమంత కాంబో హిట్ అయిన నేపథ్యంలో మళ్లీ ఆ మ్యాజిక్ రిపీట్ చేయాలని సుకుమార్ భావిస్తున్నారట.

మూవీ రివ్యూ

# 'ఛావా'

**నటీనటులు: విక్కీ కౌశల్-రష్మిక మందన్నా-అక్షయ్ ఖన్నా-డయానా పెంటీ- ప్రదీప్ రావత్-నీల్ భూపాలం-అశుతోష్ రాణా-దివ్య దత్తా తదితరులు**
**సంగీతం: ఏఆర్ రెహమాన్ ఛాయాగ్రహణం: సౌరభ్ గోస్వామి, నిర్మాత: దినేశ్ విజాన్,**
**రచన: లక్ష్మణ్ ఉటేకర్-రిషి విర్మాని-కౌశబ్ సవార్కర్-ఉన్మన్ బాంకర్-ఓంకార్ మహాజన్,**
**దర్శకత్వం: లక్ష్మణ్ ఉటేకర్**



**కథ :** ఛత్రపతి శివాజీ మరణంతో ఈ కథ ఆరంభమవుతుంది. శివాజీ చనిపోవడంతో మరాఠా సామ్రాజ్యం కుప్పకూలిపోతుందని మొఘల్ రాజు భావించి ఔరంగజేబు (అక్షయ్ ఖన్నా) సంబరాలకు సిద్ధమవుతాడు. కానీ శివాజీ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన తనయుడు శంభాజీ (విక్కీ కౌశల్).. మొఘలులకు అడ్డుగోడగా నిలుస్తాడు. మొఘల్ సామ్రాజ్యం మీద తన సైన్యంతో దాడి కూడా చేస్తాడు. ఐతే శంభాజీని ఎలాగైనా పడగొట్టాలని పంతం పట్టిన ఔరంగజేబు.. అది అంత తేలిక కాదని అర్థం చేసుకుంటాడు. దీంతో కుట్రపూరితంగా శంభాజీని పడగొట్టడానికి ఎత్తుగడ వేస్తాడు. మరి ఆ ప్రయత్నంలో అతను విజయవంతం అయ్యాడా.. శంభాజీ ఔరంగజేబు చేతికి చిక్కాడా.. చివరికి అతడి కథకు ముగింపేంటి అన్నదే 'ఛావా'.

**కథనం-విశ్లేషణ :** ఛావా.. దేశవ్యాప్తంగా మూడు వారాలుగా మార్మోగిపోతున్న పేరిది. ఉత్తరాది జనాలు ఈ సినిమా చూసి థియేటర్లలో ఉద్వేగానికి గురవుతున్న తీరు చూసి.. నిజంగా అంత గొప్పగా ఏముందీ సినిమాలో అని మన వాళ్లలో కూడా కుతూహలం కలిగింది. కొంచెం ఆలస్యం అయినా దీన్ని ఇప్పుడు గీతా సంస్థ తెలుగులోకి తీసుకొచ్చింది. అయితే రాజులు.. రాజ్యాల కథలు మనకు కొత్తవి కావు. అందులోనూ 'బాహుబలి' ఇచ్చిన హై తర్వాత.. ఇలాంటి ఓ కథతో మనవాళ్లను మెప్పించడం సవాలుగా మారింది. వివిధ భాషల నుంచి భారీ ప్రయత్నాలు కొన్ని బెడిసికొట్టాయి కూడా. బాలీవుడ్ నుంచి కూడా 'బాజీరావు మస్తానీ' లాంటి సినిమాలు వచ్చాయి. వెళ్లాయి. కానీ పెద్దగా స్పందన లేకపోయింది. ఐతే 'ఛావా' వాటన్నింటికీ భిన్నం. 'బాహుబలి'లా ఇందులో భారీతనం ఉండదు. ఇదేమీ విజువల్ వండర్ అనిపించదు. సంభ్రమాశ్చర్యాలకు గురి చేసే సన్నివేశాలుండవు. కానీ భావోద్వేగాలను పతాక స్థాయికి తీసుకెళ్లి ప్రేక్షకులను కదిలించడంలో మాత్రం 'ఛావా' ఏ గొప్ప సినిమాకూ తీసిపోదు. ఎక్కడా కథ నుంచి పక్కకు వెళ్లకుండానే హీరో పాత్రకు అదిరిపోయే ఎలివేషన్ ఇవ్వడంలో దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ విజయవంతం అయ్యాడు. ఇక ఎమోషనల్ హై గురించి చెప్పాల్సిన పనే లేదు. ఈ కథతో కనెక్ట్ అయిన వాళ్లకు సినిమా చివరికొచ్చేసరికి గుండె బరువెక్కి.. కళ్లు తడి అవ్వడం ఖాయం. చరిత్రను ఎవరికి నచ్చినట్లు వాళ్లు రాసుకున్నట్లే.. సినిమా కథలను సైతం ఎవరికి నచ్చిన శైలిలో వాళ్లు చెబుతారు. 'ఛావా' కూడా ఒక కోణంలో సాగే కథ. మొఘల్ రాజుల గురించి మనం పుస్తకాల్లో చదువుకున్నది ఒకటైతే వాస్తవంగా జరిగింది వేరనే కోణంలో ఈ కథను నరేట్ చేశారు. వాళ్ల దురాగతాలకు అడ్డుగా నిలిచిన ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ మహారాజ్ కథను వీరోచితంగా చూపించాడు దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్. భారత దేశం మొత్తాన్ని ఇస్లాం రాజ్యంగా మార్చడం కోసం ఇక్కడి రాజ్యాల మీద ఔరంగజేబు పాశవికంగా దాడి చేస్తున్న దశలో అతడికి ఎదురు నిలిచిన శివాజీ హఠాత్తుగా మరణించిన దగ్గర ఈ కథ మొదలవుతుంది. శివాజీ మరణంతో ఇక తనకు ఎదురు లేదనుకున్న దశలో ఔరంగజేబుకు శంభాజీ ఎలా ఎదురు నిలిచి పోరాడాడన్నది చాలా ఎగ్జైటింగ్ గా చూపించారు 'ఛావా'లో. శివాజీ గురించి చెప్పడానికి చాలా చరిత్ర ఉంది కానీ.. ఆయన తనయుడు శంభాజీ గురించి సామాన్య జనానికి తెలిసింది తక్కువ. చరిత్రలో ఏముందో కానీ.. ఈ సినిమాలో అతడి పాత్రను చూస్తుంటే మాత్రం ఉద్వేగం కలుగుతుంది. తన వీరత్వాన్ని చాటే తొలి ఎపిసోడే ఒక క్లైమాక్స్ చూస్తున్న ఫీలింగ్ కలిగిస్తుంది. శత్రువుల మీద సింహంలా పడిపోవడమే కాదు.. నిజంగా ఓ సింహంతోనే పోరాడే సన్నివేశం హీరో పాత్రకు అదిరిపోయే ఎలివేషన్ ఇస్తుంది. ఐతే హీరో ఇంట్రో ఎపిసోడ్ తర్వాత కథనం కొంచెం నెమ్మదిగానే నడుస్తుంది. కోట లోపలి వ్యవహారాలు.. సన్నివేశాలు కొంచెం మామూలుగానే సాగిపోతాయి. ఔరంగజేబు పాత్ర అప్పుడప్పుడూ మెరుపులు మెరిపిస్తుంటుంది. ప్రథమార్థం అయ్యేసరికి 'ఛావా' ఓ మోస్తరుగానే అనిపిస్తుంది. హిందీ ఆడియన్స్ అంతగా ఉద్వేగానికి గురయ్యేంతగా ఏముంది ఇందులో అనిపిస్తుంది. కానీ అసలు కథ తర్వాతే మొదలవుతుంది. ఔరంగజేబు మీద శంభాజీ తన సైన్యంతో మెరుపు దాడులు చేసే సీన్లతో 'ఛావా' ఊపందుకుంటుంది. ఇక ఆ తర్వాత తనకు వ్యతిరేకంగా కుట్ర జరిగి శత్రు సైన్యం శంభాజీ మీదికి దాడికి వచ్చినపుడు అతను ఎదురు తిరిగి పోరాడే సన్నివేశం అద్భుతమే. ఆ పాత్ర తాలూకు విశ్వరూపం అప్పుడే చూస్తాం. విక్కీ నటన అయితే పతాక స్థాయికి చేరుకుందక్కడ. శంభాజీ శత్రువుల చేతికి చిక్కగానే.. ఇంకేముందు కథ ముగిసింది కదా అనుకుంటాం. కానీ అక్కడ్నుంచి ఓ అరగంట పాటు కథను నడిపించి ప్రేక్షకుల గుండెల్ని మెలిపెట్టేశాడు దర్శకుడు. ఆ సన్నివేశాల గురించి చెప్పడం కాదు.. నేరుగా చూడాల్సిందే. 'ఛావా' ఎందుకు అంతమందిని కదిలించేసిందో చివరి అరగంటలోనే తెలుస్తుంది. ద్వితీయార్థం 'ఛావా' స్థాయిని అమాంతం పెంచేస్తుంది. ఈ కథను చెప్పడంలో ఎంచుకున్న కోణం కొందరికి అభ్యంతరకరంగా అనిపించొచ్చు. ఇందులో చూపించిందంతా నిజమా కాదా అనేది చర్చనీయాంశం. కానీ చెప్పాలనుకున్న కథను మాత్రం 'ఛావా' బృందం చాలా పకడ్బందీగా చెప్పింది. ఇలాంటి ఎమోషనల్ హై అందించే సినిమాలు అరుదే.

చివరగా: ఛావా.. ఒక యోధుడి కథ-ఉద్వేగభరితంగా

రేటింగ్- 3/5


## మానవజాతి మనుగడకు
# ప్రాణం పోసింది మగువ

**మహిళా మణులకు దినోత్సవ మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయ మహిళా శుభాకాంక్షలు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పెద్దపీట వేస్తోందని జర్మనీ పర్యటనలో ఉన్న మంత్రి దుర్గేష్ ఈ మేరకు ప్రకటనలో పేర్కొన్నారు. మహిళామూర్తులకు పురుషులందరూ దన్నుగా నిలవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. మాతృత్వం, వీరత్వం, దాతృత్వం వంటి నవరసాలను పోషించగలిగే ఏకైక ప్రాణి ఈ ప్రపంచంలో కేవలం స్త్రీ మాత్రమే అని కీర్తించారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ.. త్యాగంలో, అనురాగంలో తరగని పెన్నిధి మగువ అంటూ అభివర్ణించారు. స్వాతంత్రోద్యమ సమయంలో మొట్టమొదటగా కత్తిపట్టిన వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి దగ్గర్నుంచి నేటి చెడు మీద పోరాటం చేస్తున్న ప్రస్తుత ప్రజా ప్రతినిధుల వరకు ఎందరో మహిళామణులు విస్తృతంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మహిళా హక్కులు హరించబడ్డాయని, మహిళాశక్తి సన్నగిల్లిపోయిందని విమర్శించారు. ప్రపంచంలోని ప్రతి విజయవంతమైన సమాజం వెనుక బలమైన సాధికారత కలిగిన మహిళ ఉంటుందన్నారు. తల్లిగా,సోదరిగా, భార్యగా, కూతురుగా జీవితంలోని ప్రతి దశలో మగవాడిని నడిపించేది మహిళ అని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. స్త్రీని గౌరవిద్దాం .. ఆమెకు సంరక్షణ గా ఉందామని సమాజానికి మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.

# భారత్‌కు పిచ్ అనుకూలతపై పిచ్చి మాటలు



'మ్యాచ్ లన్నీ దుబాయ్ లో ఆడడం భారత్ కు అనుకూలం..' చాంపియన్స్ ట్రోఫీ సందర్భంగా ఇంగ్లండ్ మాజీ కెప్టెన్లు మైక్ అథర్టన్, నాసిర్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలివి... ఆస్ట్రేలియా కెప్టెన్ కమ్మిన్స్ కూడా ఇదే విధంగా మాట్లాడినట్లు కథనాలు వచ్చినా, చివరకు అతడు ఖండించాడు. వాస్తవానికి దుబాయ్ పిచ్ లు నెమ్మదిగా ఉన్నాయి. పైగా టీమ్ ఇండియాకు కూడా సొంత పిచ్ లేం కావు. చాలా రోజుల తర్వాత అదీ వన్డే ఫార్మాట్లో ఇక్కడ ఆడుతోంది రోహిత్ శర్మ టీమ్. అయినా, ఇంగ్లండ్ మాజీలకు మాత్రం కుళ్లుగా మారింది. విమర్శించడానికి ఏ అవకాశమూ లేక ఈ పాయింట్ ను లేవెనెత్తారు. దీనికి భారత బ్యాటింగ్ దిగ్గజం సునీల్ గావస్కర్ కూడా దీటుగానే సమాధానం చెప్పాడు. చాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ సంచలన నిర్ణయం? ఒకవేళ భారత జట్టు పాకిస్థాన్ వెళ్లి లాహోర్, రావల్పిండిలో మ్యాచ్ లు ఆడింది అనుకుందాం..? అక్కడ ఇంగ్లండ్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ జట్లు 350 పైగా పరుగులు చేశాయి. వాటి కంటే మెరుగైన బ్యాటింగ్ లైనప్ ఉన్న భారత జట్టు 400 పరుగులు చేస్తుంది కదా.?? ఈ లెక్కన దుబాయ్ లో ఆడడం భారత్ కే మైనస్ అనుకోవాలి. ఇవేమీ పట్టించుకోకుండా న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ కూడా భారత్ కు మైదానంలో పిచ్ తెలిసి ఉండటం కలిసొచ్చే అంశమని అంటున్నాడు. అయితే, తాము తీవ్రంగా ప్రయత్నిస్తామని తెలిపాడు. మ్యాచ్ లో ఏం చేయాలో పిచ్ కొద్దిగా నిర్ణయిస్తుందని.. పిచ్ పరిస్థితి భారత్ కు బాగా తెలుసు అని వ్యాఖ్యానించాడు. లాహోర్ తో పోలిస్తే దుబాయ్ లో బంతి మరింత నెమ్మదిగా కదులుతోందని.. దీన్ని కూడా తాము విస్మరించమని శాంట్నర్ అన్నాడు. వాస్తవానికి ఈ చాంపియన్స్ ట్రోఫీలో భారత్ తో రెండోసారి తలపడుతోంది కివీస్. దుబాయ్ లో జరిగిన గ్రూప్ మ్యాచ్ లో 44 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇప్పుడు మరింత మెరుగ్గా వచ్చామని శాంట్నర్ అంటున్నాడు. టోర్నీల సందర్భంగా మ్యాచ్ ల కోసం వివిధ ప్రదేశాలకు ప్రయాణించడం సాధారణమేనని పేర్కొన్నాడు. 5 వికెట్ల వీరుడు డౌటే? చాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్ లో భారత్ పై ఐదు వికెట్లు పడగొట్టిన పేసర్ మాట్ హెన్రీ ఫైనల్ ఆడడం అనుమానమే. దక్షిణాఫ్రికాతో సెమీ ఫైనల్లో క్లాసెన్ క్యాచ్ అందుకునే క్రమంలో హెన్రీ భుజానికి గాయమైంది.ం

## గౌతమి సూపర్ బజారు లీజు
# అవినీతిలో బాధ్యులపై లీగల్

**క్రిమినల్ చర్యలు ఉంటాయి... ఛీ కొట్టినా జగన్ ప్రతిపక్ష హోదా అడుగుతుంటే జనం నవ్వుతున్నారు.**

**మాజీ సీఎం జగన్ నుంచి మాజీ ఎంపీ భరత్ వరకు ఇదే తత్వం..**

**పందిరి మహదేవుడు సత్రం స్థలాన్ని రూ.2 లక్షలతో శుభ్రం చేయించి ఇచ్చాం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఛీ కొట్టినా వైకాపా వారు ప్రతిపక్ష హోదా అడుగుతుంటే జనం చూసి నవ్వుకుంటున్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మాజీ సీఎం జగన్ నుంచి రాజమండ్రి పారాచ్యూట్ లీడర్, మాజీ ఎంపీ మార్గాని భరత్ వరకు ఇదేతంతని విమర్శించారు. ప్రతిపక్ష వైసీపీ నాయకులు ప్రజా సమస్యల పట్ల, అభివృద్ధి పట్ల బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలకు రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. చట్ట సభలంటే గౌరవం, బాధ్యత లేని జగన్ కు ప్రతిపక్ష హోదా ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా ప్రతిపక్ష హోదా అంటూ గగ్గోలు పెడుతున్న జగన్ వింతవైఖరి చూసి జనం నవ్వుకుంటున్నారని అన్నారు. మాజీ ఎంపీ, పారాచ్యూట్ లీడర్ భరత్ అయితే ప్రెస్ మీట్లు పెట్టడం, లేదంటే రీల్స్ చేసుకోవడమే సరిపోతోందని విమర్శించారు. ప్రతిపక్షానికి బాధ్యత, విలువ ఉంటుందని కాని వైసీపీ నాయకులు మాత్రం అలా ఉండరని అన్నారు. తాము ప్రతిపక్షంలో ఉండగా ప్రజా సమస్యలపై పోరాటం చేసి ప్రభుత్వానికి వాటిని ఎత్తి చూపేవారమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ గుర్తు చేశారు. తమ కూటమి అధికారంలోకి వచ్చి 9 నెలలు అయిందని, కాని ప్రతిపక్ష పారాచ్యూట్ లీడర్ భరత్ ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఏదేదో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. తనకు సిటీలోని 42 వార్డుల్లో ఏ సందులో ఏసమస్య ఉందో పేర్లతో సహా చెప్పగలనని పారాచ్యూట్ లీడర్ అలా చెప్పగలడా అని నిలదీశారు. వైసీపీ నిర్లక్ష్యం వల్ల ఐదేళ్ళుగా నష్టపోయిన రాజమండ్రి సిటీకి పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. పార్కులు, స్టేడియం అభివృద్ధి చేస్తున్నామని, వి.ఎల్.పురం లారీ స్టాండ్ వద్ద స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కాని ఓర్వలేనితనంతో తనను విమర్శిస్తున్నారని అన్నారు. ప్రభుత్వాసుపత్రిని చక్కదిద్దేందుతున్నామని, ప్రత్యేక అధికారిని నియమించామని, గత ఐదేళ్లుగా వాళ్ళు ఆపని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లపై ఉక్కుపాదం మోపామని, మహిళా కళాశాలలో సమావేశాలు నిర్వహించి మహిళా రక్షక్ ఏర్పాటు చేశామని చెప్పారు. తన తండ్రికి చెప్పు చూపించినా భరత్ తండ్రి



ఎదురైతే నమస్కారం పెడుతుంటానని అది తన సంస్కారం అని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. పేపరుమిల్లు పరంపర కార్మికులకు ఉద్యోగాలు వేయించి రూ. కోట్లు పంచుకున్నారని, కాదని చెప్పే ధైర్యం మాజీ ఎంపీకి ఎందుకు లేదని నిలదీశారు. మీడియా సమావేశాలు పెట్టి పసలేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. నగరం నడిబొడ్డున ఉన్న గౌతమీ సూపర్ బజారుకు చెందిన రూ. 5 కోట్ల స్థలాన్ని కాపాడామని చెప్పారు. 11 ఏళ్ళ లీజును అక్రమంగా 33 ఏళ్ళ లీజుకు ఎలా ఇచ్చారని, వారు కోర్టుకు వెళ్ళినా నిర్మాణాలు జరగకుండా ఆపగలిగామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. పారాచ్యూట్ లీటరుకు తనపై అక్కసు తప్ప ప్రజలపై ఎలాంటి ప్రేమ బాధ్యత ఉండదని అన్నారు. స్థానిక 9వ వార్డులోని పందిరి మహదేవుడు సత్రం స్థలం శుభ్రం చేయడానికి తమ బంధువులు రూ. 2 లక్షలు ఖర్చు చేశారని, అక్కడ ఫంక్షన్ అయిపోగానే దానిని సత్రం అధికారులకు అప్పగించారని, దానిని కూడా తప్పుపట్టి తప్పుడు ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. పుష్కరాలు ఘనంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరామని, ముందుగానే అభివృద్ధి పనులు చేపడతారనిఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. 3 మద్యం షాపులు మాజీ ఎంపీ భరత్ పక్కన ఉండే వ్యక్తికే లాటరీలో వచ్చాయని అయినా అందులో ఏదో జరిగి పోతున్నట్లు గగ్గోలు పెడుతున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వ్యాఖ్యానించారు. దీనిపై జనసేన సిటీ ఇన్చార్జి అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ భరత్ కూడా ఉండే మేకా అనే అతనికి మద్యం షాపులు వచ్చాయని, అందులో లాభాలు లేవు, నష్టపోతున్నామని మద్యం వ్యాపారులు చెబుతుంటే ఇంకా ఎమ్మెల్యేకు ముడుపులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు కాశి నవీన్ కుమార్, నరేంద్ర, రెడ్డి మణేశ్వరరావు, మజ్జి రాంబాబు, యిన్నమూరి దీపు, ద్వారా పార్వతి సుందరి, శెట్టి జగదీష్, నల్లం శ్రీను, బుద్దిగ రవి, గుత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com